అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రిభువనగిరి
1
ఆదివారం 19 ఫిబ్రవరి 2023

జాతర శిబిరాన్ని తనిఖీ చేసిన రీజినల్ మేనేజర్

నవతెలంగాణ-కోదాడరూరల్

మేళ్లచెరువు జాతర సందర్భంగా భక్తులకు అసౌకర్యం కలగకుండా ఆర్టీసీ అధికారులు ఏర్పాట్లు చేయాలని నల్లగొండ రీజినల్ మేనేజర్ శ్రీదేవి అన్నారు. శనివారం మేళ్లచెర్వులో స్వయంభు శంభులింగేశ్వర స్వామిని దర్శించుకొని అనంతరం పట్టణంలోని ఆర్టీసీ బస్సు ప్రయాణ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన బస్సు శిభిరాన్ని పరిశీలించారు. ప్రయాణికులకు అదనంగా చేయాల్సిన సౌకర్యాలను అధికారులకు సూచించారు. అధికారులు జాతర పూర్తయ్యే వరకు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో కోదాడ డిపో మేనేజర్ శ్రీహర్ష క్యాంపు వాలంటీర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

మంగతాయారమ్మ మృతి మట్ల పలువురు సంతాపం

నవతెలంగాణ-హుజూర్‌నగర్

ప్రముఖ హార్మోనియం కళాకారులు సినిమా అసిస్టెంట్ డైరెక్టర్ ముడుంబా వెంకట నరసింహ చార్యుల సతీమణి మంగతాయారమ్మ శనివారం ఉదయం మృతి చెందారు. ఆమె మృతికి పట్టణంలోని పలువురు సంతాపం వ్యక్తం చేశారు. రామాలయం ఎదురుగా ఉన్న వారి స్వగృహంలో అనారోగ్య కారణాలతో ఆమె మృతి చెందారు. ఆమెకు ఐదుగురు కుమారులు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.

గులాబీ ఆకర్ష్...

- చేరికలకు పదును పెట్టిన మంత్రి జగదీశ్‌రెడ్డి
- కాంగ్రెస్,బీజేపీలను మానసికంగా బలహీనపరిచే వ్యూహం
- షురూ అయినా చేరికల పర్వం
- ఆపరేషన్ షురూ

నవతెలంగాణ-సూర్యాపేట

జిల్లావ్యాప్తంగా ఇప్పటికే కొనసాగుతున్న ఆపరేషన్ ఆకర్ష్ కార్యక్రమానికి విద్యుత్, ఎస్సీ అభివృద్ధి శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్ రెడ్డి మరింతగా పదును పెడుతున్నారు.అందులో భాగంగా పార్టీకి చెందిన ప్రజా ప్రతినిధులు, సీనియర్ నాయకులు, పెద్దలకు దశా..దిశ నిర్దేశించారు. తాజా రాజకీయ పరిణామాలలో ముందస్తు ఎన్నికల ప్రచారంతో పాటు సాధారణ ఎన్నికల గడువు సమీపిస్తున్న నేపథ్యంలో ఇతర పార్టీల నుండి బీఆర్‌ఎస్‌లోకి పెద్దఎత్తున వలసలను ప్రోత్సహించాలని వారిని మంత్రి ఆదేశించినట్టు తెలిసింది.నియోజకవర్గంలో అభివృద్ధితో ఉరకలు పెట్టిస్తున్న మంత్రి మున్ముందు కాంగ్రెస్, బీజేపీలోకి వలసలను నివారించి.. వారిని బీఆర్‌ఎస్‌లోకి ఆహ్వానించే విధంగా వ్యూహాత్మకంగా వ్యవహరిస్తున్నట్టు తెలుస్తోంది.కొత్త చేరికలకు సంబంధించి వయ ప్రయాసాలను లెక్క చేయవద్దనే సంకేతాలు మంత్రి నుండి వారికి అందినట్టు తెలిసింది. దీంతో ఆ పార్టీకి చెందిన ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు,అంతరంగికులు, కౌన్సిలర్లు రంగంలోకి దిగారు.మంత్రి చెప్పినట్లుగానే నియోజకవర్గంలో ఆపరేషన్ ఆకర్ష్‌ను షురూ చేశారు. ఎవరు వచ్చే అవకాశంఉన్నదో వారు పార్టీలో చేరికకు మార్గం సుగమం చేస్తున్నారు. ఇప్పటికే నియోజకవర్గంలో పలు అంతర్గత భేటీలు ముగిసినట్టు వినికిడి.సూర్యాపేట నియోజకవర్గ నాయకులతో మంత్రి చర్చించి కొత్త చేరికలకు ద్వారాలు తెరుస్తున్నారు.ఇందులో భాగంగానే నియోజకవర్గంలో వివిధ పార్టీల నుండి బీఆర్‌ఎస్‌లోకి చేరికలు పెరిగాయి. ఇప్పటికే కాంగ్రెస్ పై పూర్తి స్థాయిలో దృష్టి సారించి అందులో గల పలువురు నాయకులతో పాటు కొంతమంది కౌన్సిలర్లను పార్టీలోకి ఆహ్వానించినట్లు...ఇదిగాక ఇంకొందరితో సంప్రదింపులు జరిపినట్టు తెలిసింది.ప్రధానంగా నియోజకవర్గంలో చేరికల సందడితో ప్రతిపక్షాలను దెబ్బతీయాలనే వ్యూహంతో మంత్రి వ్యవహరిస్తున్నారు.అభివృద్ధి కోసం పలువురు చేరుతుండగా ఇంకొందరికి ఎలాంటి సమస్యలు ఉన్నా వాటిని తీర్చడానికి పార్టీ సమాయత్తమవుతుంది. నియోజకవర్గంలో మంత్రి చేసిన అభివృద్ధి 20 ఏండ్ల కాలంలో ఎన్నడూ జరగలేదని పేర్కొంటూ ఇతర పార్టీలకు చెందిన వారు అధికార పార్టీలో చేరుతున్నారు.రానున్న ఎన్నికల్లో గులాబీజెండా ఎగరవేయడమే లక్ష్యంగా



ఆపరేషన్ ఆకర్ష్‌కు తెరలేపిన అధికార పార్టీ తాజాగా మరింత దూకుడు పెంచింది.ఎన్నికలకు గడువు దగ్గర పడుతున్న కొద్దీ ఇతరపార్టీల నుండి ఎడాపెడా చేరికలను ప్రోత్సహిస్తోంది.ప్రధానంగా తనకు గట్టి పోటీదారుగా భావిస్తున్న కాంగ్రెస్‌ను వ్యూహాత్మకంగా దెబ్బతీసే పనిలో తలమునకలైంది.ఇదిగాక ఆ పార్టీలో రెండు వర్గాలుగా కార్యక్రమాలు వేర్వేరుగా జరుగుతుండడంతో పార్టీలో అసంతృప్తితో ఉన్న వారిపై అధికార పార్టీ దృష్టి సారించింది.ప్రధానంగా కాంగ్రెస్, బీజేపీలను మానసికంగా బలహీనపరిచే వ్యూహంలో చేరికలను ముమ్మరం చేస్తున్నారు.ప్రధానంగా మంత్రి తనదైన శైలిలో చక్రం తిప్పుతున్నారు.ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ఆపరేషన్ ఆకర్ష్‌కు మరింతగా మంత్రి పదును పెట్టారు. ప్రధానంగా కాంగ్రెస్‌కు చెందిన కొంతమంది కౌన్సిలర్ల చేరికకు రంగం సిద్ధం చేసినట్టు తెలిసింది.ఈ చేరికలు కూడా ఒకే రోజు కాకుండా ఒక్కొక్కరికి ఒకరోజు గ్యాప్ లు ఇస్తూ చేరికల కార్యక్రమానికి స్కెచ్ వేసినట్టు సమాచారం.ఇప్పటికే కాంగ్రెస్‌లోని కొంతమంది మంత్రి సమక్షంలో కండువాలు కప్పుకోగా మరి కొంతమంది పార్టీలో చేరేందుకు సమాయత్తమవుతున్నారు.ఈ క్రమంలో కరుడుగట్టిన కాంగ్రెస్ కౌన్సిలర్ మడిపల్లి విక్రమ్ నేడు ఆదివారం మంత్రి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరనున్నారు. ఇందులో భాగంగానే శుక్రవారం జరిగిన సీఎం కేసీఆర్ బర్త్ డే వేడుకల్లో విక్రమ్ పాల్గొని మంత్రికి కేక్ తినిపించడం గమనార్హం. ఇదే దారిలో ఆ పార్టీకి చెందిన ఇంకొందరు ఉన్నట్టు తెలుస్తోంది. ఇదిగాక నియోజకవర్గంలోని ఒక మండలానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు కూడా త్వరలో కారెక్కనున్నట్టు ప్రచారం ఊపందుకుంది.చేరికలకు మంత్రి జగదీశ్‌రెడ్డి మాత్రమే నాయకత్వం వహిస్తూ వ్యూహాత్మకంగా ముందుకెళ్తున్నారు.మంత్రి కూడా చేరినవారికి భవిష్యత్ ఉంటుందని హామీ ఇస్తున్నారు.మరి రానున్న రోజులలో ఆపరేషన్ ఆకర్ష్ ఏ విధంగా ఉండనున్నదో వేచి చూడాలి.

శివనామస్మరణతో మారుమోగిన శివాలయాలు



- కిటకిటలాడిన దేవాలయాలు
- ప్రత్యేక పూజలు నిర్వహించిన భువనగిరి ఎంపీ, నల్లగొండ ఎమ్మెల్యే
- దేవాలయాల వద్ద భారీ బందోబస్తు

నవతెలంగాణ-నల్లగొండ

ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా శివాలయాలు మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని 'ఓం నమః శివాయ' అనే శివనామస్మరణతో మార్మోగుతున్నాయి. ఆలయ పాలక మండలి సభ్యులు అధికారులు దేవస్థానాలను సర్వాంగ సుందరంగా ముస్తాబు చేశారు. భక్తులు వేకువజాము నుంచే ఆ పరమేశ్వరుని సన్నిధికి చేరుకొని ప్రత్యేక పూజలు చేశారు. పార్వతీ పరమేశ్వరులు కొలిస్తే ముక్తి లభిస్తుందనే నమ్మకంతో మహా శివరాత్రి ప్రత్యేక పూజలలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అంతే కాకుండా ఉపవాస దీక్షలు చేశారు. లింగార్చనలు, మహన్యాస పూర్వక రుద్రాభిషేక పూజలు, శివజాగరణతో భక్తి భావం ఉట్టిపడేలా శైవ క్షేత్రాలు దర్శనం ఇస్తున్నాయి. శనివారం జిల్లా కేంద్రంలోని పానగల్‌లో గల పచ్చల, ఛాయా సోమేశ్వరాలయాలతో పాటు పట్టణంలోని ఆయా దేవాలయాలలో శివరాత్రి పర్వదినం సందర్భంగా భక్తులు పోటెత్తారు. తెల్లవారుజామున 3 గంటలకే సర్వదర్శం, ఉదయం 4 గంటలకు మహన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం నిర్వహించారు. భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి, నల్లగొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి, జిల్లా కలెక్టర్ టీ.వినయ్‌కృష్ణారెడ్డి, జిల్లా ఎస్పీ అపూర్వరావు, బీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షుడు పిల్లి రామరాజుయాదవ్, శివరాత్రి పర్వదినం సందర్భంగా ఛాయా, పచ్చల సోమేశ్వరాలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. వీరికి పాలక మండలి సభ్యులు, అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఛాయా సోమేశ్వర ఆలయ పాలక మండలి సభ్యులు ప్రత్యేక క్యూ లైన్ ఏర్పాటు చేశారు. కోలాట బృందంతో కళా నృత్యాలు ఏర్పాటు చేశారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా డీఎస్పీ నరసింహారెడ్డి ఆధ్వర్యంలో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ట్రస్మ ఆధ్వర్యంలో భక్తులకు ఇబ్బందులకు గురికాకుండా బస్టాండ్, గడియారం సెంటర్, భాస్కర్ టాకీస్ హైదరాబాదులో వీటీ కాలనీల నుండి ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించారు. ఛాయా సోమేశ్వర ఆలయంలో శివపార్వతుల కళ్యాణానికి నలగొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి దంపతులు పట్టు వస్త్రాలు సమర్పించి కళ్యాణోత్సవంలో పాల్గొన్నారు. పచ్చల సోమేశ్వర ఆలయంలో ఆలయ చైర్మెన్ సూర మహేష్ దంపతులు స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించి కళ్యాణ్ ఉత్సవంలో పాల్గొన్నారు. ఆదివారం తెల్లవారు జామున 4.30 గంటలకు స్వామి వార్ల పల్లకి సేవ, అగ్నిగుండాల కార్యక్రమాలు చేపట్టనున్నారు. సాయంత్రం తెప్పోత్సవం, పల్లవింపు సేవ మొదలైన కార్యక్రమాలు జరపనున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులూ కలగకుండా ఆలయ నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో ఛాయా సోమేశ్వర ఆలయ చైర్మెన్ గంట్ల అనంతరెడ్డి, సభ్యులు తిరుమల్ రెడ్డి, ఆలయాల అర్చకులు, మెంబర్లు పాల్గొన్నారు.

పరమశివుని దీవెనలు ప్రజలందరిపై ఉండాలని బీఆర్‌ఎస్ రాష్ట్ర కార్యదర్శి చాడ కిషన్ రెడ్డి అన్నారు. శనివారం మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని పట్టణంలోని పచ్చల సోమేశ్వర స్వామి దేవస్థానంలో స్వామివారికి అభిషేకాలు, ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి మాట్లాడారు. ప్రజలందరికీ శివరాత్రి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆలయ అర్చకులు, కమిటీ సభ్యులు కిషన్‌రెడ్డిని శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కేవీ.రమణచారి, 1వార్డు కౌన్సిలర్ ఆలకుంట్ల రాజేశ్వరి మోహన్, ఆలయ చైర్మెన్ శిరసు మహేష్, వెంకటేశ్వర స్వామి ఆలయ చైర్మెన్ కొడదల యాదగిరి, ఆకుతోట వెంకటేశ్వర్లు, ముక్కామల వెంకన్నయాదవ్, ఆలుగుబెల్లి సైదిరెడ్డి, కంచర్ల శ్రవణ్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

నాగార్జునసాగర్: నల్లగొండ జిల్లా చందంపేట మండలంలోని శ్రీ కాత్యాయిని సమేత మల్లికార్జున స్వామిని దర్శించుకోవాలంటే సాహసయాత్ర చేయవలసిందే..! నాగార్జునసాగర్ జలాశయంలో ఐలాండ్ బౌద్ధ మ్యూజియం గురించి అందరికీ తెలిసిన విషయమే. జలాశయం నడిమధ్యలో ఎత్తైన కొండపై కొలువై ఉన్న చారిత్రక ఐలాండ్ టెంపుల్ ఏలేశ్వర స్వామి ఆలయం. మహా శివరాత్రి పర్వదిన సందర్భంగా వివిధ ప్రాంతాల నుండి భక్తులు శనివారం అధిక



సంఖ్యలో తరలివచ్చారు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసిన లాంచీలలో ఏలేశ్వరం కొండకు వెళ్లడానికి శనివారం ఉదయం నుండే భక్తులు లాంచీ స్టేషన్‌లో కిటకిటలాడారు. ఏలేశ్వరం గుట్టను భక్తులు సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించి తమ మొక్కులను తీర్చుకున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో మంచి నీళ్లను, అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. హిల్ కాలనీలోని విజయవిహార్ వద్ద లాంచీ స్టేషన్‌కు వెళ్లే మార్గంలో ఓ స్వచ్ఛంద సంస్థ ద్వారా పులిహోర ప్యాకెట్లను నాగార్జునసాగర్ సర్కిల్ సీఐ నాగరాజు, స్థానిక ఎస్ఐ రాంబాబు ఆధ్వర్యంలో భక్తులకు పంపిణీ చేశారు. అదేవిధంగా హిల్ కాలనీలోని కాత్యాయనీ ఏలేశ్వరం స్వామి ఆలయంలో, పైలాన్ కాలనీలోని శివాలయంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు.



నార్కట్‌పల్లి: మండల పరిధిలోని నక్కలపల్లి గ్రామంలో గల శ్రీ జల రామలింగేశ్వర స్వామి ఆలయంలో శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని శనివారం జడ్పీ చైర్మెన్ బండ నరేందర్‌రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 50 సంవత్సరాలుగా నక్కలపల్లి గ్రామంలో భూగర్భ జలాన్ని పెంచుతున్న జల రామలింగేశ్వర స్వామికి శివరాత్రి పురస్కరించుకొని ఉత్సవాలు నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బండ అమృతరెడ్డి, గొనారెడ్డి, పీఏసీఎస్ చైర్మెన్ బండ జగన్మోహన్‌రెడ్డి, ఎంపీటీసీ కనుకు అంజయ్య, స్థానిక సర్పంచ్ ఈద మాదవి నర్సింహా, ఉప సర్పంచ్ శ్రీపతి సైదులు, నాయకులు చీనేటి సత్తయ్య భాషాపాక రవికుమార్, వరికుప్పల వెంకన్న, గుత్త కరుణాకర్ రెడ్డి, సుఖేందర్, డెంకల సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

శివరాత్రి సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలో రెండవ శ్రీశైలంగా ప్రసిద్ధి చెందిన మండల పరిధిలోని చెరువుగట్టులో గల శ్రీ పార్వతీ జడల రామలింగేశ్వరస్వామి వారి ఆలయంలో శనివారం జిల్లా గ్రంథాలయ చైర్మెన్ రేగట్టే మల్లిఖార్జున్‌రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చెర్వుగట్టు సర్పంచ్ మల్ల బాలక్రిష్ణ, దాసరిగూడెం సర్పంచ్ దంపతులు ఉన్నారు.



కోదాడరూరల్: మండల పరిధిలోని కాపుగల్లు గ్రామ సమీపంలో వెలసిన వీరభద్ర స్వామి ఆలయంలో శనివారం శివరాత్రి ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. గ్రామంలో ఉన్న శివాలయం దేవాలయాల్లో భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. ఈ ఉత్సవాలకు మాజీ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆమె వెంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తూమాటి వరప్రసాద్‌రెడ్డి, నాయకులు రేవూరి వెంకటాచారి, తదితరులు పాల్గొన్నారు.

జాతీయ మహాసభలను జయప్రదం చేయండి



- ఎన్నికల్లో 119 అసెంబ్లీ స్థానాలకు ఏఐఎఫ్‌బీ పోటీ
- రాష్ట్ర ఉపాధ్యక్షులు జోజిరెడ్డి

నవతెలంగాణ-మిర్యాలగూడ

ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ 19 వ జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని ఉత్తర తెలంగాణ జిల్లాల ఇన్‌చార్జి, తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు అంబటి జోజిరెడ్డి అన్నారు. శనివారం స్థానిక కార్యాలయంలో పార్టీ 19వ జాతీయ మహాసభల వాల్ పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ స్థాపించి 83 ఏండ్లు పూర్తయిన సందర్భంగా మొదటిసారి తెలంగాణలో హైదరాబాద్‌లో జాతీయ మహాసభలను జరుపుకోవడం చాలా గర్వంగా ఉందన్నారు. 19వ జాతీయ మహాసభల సందర్భంగా పార్టీని బలోపేతం చేస్తూ యువతని, మహిళలను పెద్ద ఎత్తున ఉద్యమంలోకి తీసుకొచ్చే విధంగా కృషి చేస్తున్నట్లు తెలిపారు. 2023 అసెంబ్లీ ఎలక్షన్‌లో తెలంగాణ రాష్ట్రంలోని 119 స్థానాలలో ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ అభ్యర్థులను పోటీలో నిలుపుతుందని చెప్పారు. వచ్చే 2023 ప్రభుత్వం ఏర్పాటు చేసే విషయంలో ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ ప్రముఖ పాత్ర పోషిస్తుందన్నారు. హైదరాబాద్ నగరంలో ఈ నెల 23 నుంచి 26 వరకు జరగనున్న జాతీయ మహాసభలను జయప్రదం చేస్తూ... పెద్ద ఎత్తున రాష్ట్రంలోని దేశంలోని రాజకీయాలలో మార్పులను తీసుకొచ్చేటందుకు కరసత్తు చేయనున్నామన్నారు. రాజ్యాంగ నిర్మాణ కర్త డాక్టర్ బీఆర్ అంబేద్కర్ గురించి అనుచిత వ్యాఖ్యలు చేసి వ్యక్తులపైన కఠినంగా చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎంఏ.సమీఖాద్రీ, పరంగిరాము, సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి అందే బీరయ్య, జిల్లా ఉపాధ్యక్షులు ఎండీ.షఫీ, మహిళా విభాగం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు చెన్నబోయిన నర్సమ్మ, పరంగి శాంతికుమారి, యువజన విభాగం జిల్లా నాయకులు నజీర్, సంతోష్, కార్మిక విభాగం జిల్లా నాయకులు ఎండీ.జలీల్, విద్యార్థి విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎద్దు ప్రవీణ్, స్టీఫెన్ తదితరులు పాల్గొన్నారు.

'విద్యార్థులు పరీక్షల పట్ల భయం విడాలి'



నవతెలంగాణ-కోదాడరూరల్

విద్యార్థులు పరీక్షల పట్ల భయం వీడి ప్రణాళికతో సిద్ధమైతే విజయం సులభం అవుతుందని విజయీభవ ట్రస్ట్ వ్యవస్థాపకులు, వ్యక్తిత్వ వికాసా నిపుణులు చారుగాండ్ల రాజశేఖర్ పేర్కొన్నారు. శనివారం పట్టణంలోని ప్రభుత్వ బాలికల మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలలో విద్యార్థులకు పరీక్షల్లో భయం లేకుండా సులువుగా ఉత్తీర్ణత సాధించేందుకు పలు అంశాల పట్ల అవగాహన కల్పించారు. విద్యాభ్యాసంలో పరీక్షలు సహజమని, వాటిని ప్రణాళిక బద్ధంగా చదువుతూ ఉత్సాహంగా ఉండాలన్నారు. లాఫింగ్ తెరపి, యోగ, ఆరోగ్య సూత్రాలు, ఏకాగ్రత, మేధోశక్తి పెంచుకునే మార్గాలను సూచించారు. ప్రతి దశలో ఎదురయ్యే విజయాలను, సవాళ్లను ఎదుర్కొంటూ సానుకూల దృక్పథంతో జీవితంలో ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ప్రిన్సిపాల్ పోతుగంటి నాగేశ్వరరావు, పాఠశాల ప్రిన్సిపాల్ మాధురి శర్మ ఉపాధ్యాయులు నీలా, శ్వేత, రమాదేవి, హాజీరా, జ్యోతి, భవాని, ప్రమీల, అరుణ, లక్ష్మీ, జుబేదా తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ప్రైమర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్

నవతెలంగాణ-నల్లగొండ డెస్క్





తెలంగాణ ప్రైమరీ లీగ్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో దేవరకొండ, అచ్చంపేట, కల్వకుర్తి నియోజకవర్గాల స్థాయి క్రికెట్ టోర్నమెంట్‌ను మార్చి 10 నుండి నిర్వహిస్తున్నట్లు ఆర్గనైజేషన్ గౌరవాధ్యక్షులు డీ.సురేష్, అధ్యక్షులు వీ. సైదులు తెలిపారు. శనివారం డిండి మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఈ క్రికెట్ పోటీలు హైదరాబాద్ శ్రీశైలం హైవే పై కొట్రగేట్, జెపి నగర్ వద్ద నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఈ పోటీల్లో ప్రథమ బహుమతి లక్ష రూపాయలు, ద్వితీయ బహుమతి పదివేల రూపాయలు బహుకరించబడుతుందన్నారు. ఈ పోటీలలో పాల్గొనే జట్లు ఎంట్రీ ఫీజు 1999 రూపాయలు చెల్లించి మార్చి 10 వరకు రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని కోరారు. పోటీలు మార్చి 20వ తేదీ సోమవారం ఉదయం 9 గంటలకు ప్రారంభమవుతాయని తెలిపారు. ఈ పోటీలో పాల్గొనేవారు నిబంధనలను పాటించాలన్నారు. పోటీలో పాల్గొనే క్రీడాకారులు డ్రెస్ కోడ్ తప్పనిసరిగా వేసుకోవాలన్నారు. లీక్ మ్యాచ్లు 8 ఓవర్లు, సెమీఫైనల్, ఫైనల్ మ్యాచులు10 ఓవర్ల మ్యాచ్‌లుగా నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. మ్యాచ్ ముందు 30 నిమిషాల ముందే టీం సభ్యులు ఆటస్థలం వద్ద ఉండాలన్నారు. ఆటలో ఎంపైర్లదే తుది నిర్ణయం అని మొత్తం టోర్నమెంట్ నాకౌట్ పద్ధతిలో జరపబడుతుందన్నారు. ఆసక్తి గలవారు 7077779640 నెంబరును సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్గనైజేషన్ కార్యనిర్వాహక అధ్యక్షులు ఆర్ .రవితేజ, ప్రధాన కార్యదర్శి డీ.వినోద్, వీ. మహేష్, జాయింట్ కార్యదర్శులు డీ.హరీష్, డీ.నవీన్, డీ. ప్రసాద్, కార్యనిర్వాహక సభ్యులు డీ. వెంకటేష్, వీ. అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

మిషన్ భగీరథ నీళ్లు అందించండి మహాప్రభో...

- అర్థనగ్న ప్రదర్శనతో చెవిలో పూలు పెట్టుకొని, ఖాళీబిందె నెత్తిన ఎత్తుకొని నిరసన

నవతెలంగాణ-కోదాడరూరల్

మిషన్ భగీరథ నీళ్ల అందించండి మహా ప్రభువా అని మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే రేపాల శ్రీనివాసరావు అన్నారు. అనంతగిరి మండలంలోని వెంకటరామపురం గ్రామ పరిధిలోని ఇందిరమ్మ కాలనీలో నీళ్లు రావట్లేదని తెలుసుకొని మిర్యాలగూడ నుంచి వచ్చానన్నారు. శనివారం అర్థనగ్న ప్రదర్శనతో చెవులో పూలు పెట్టుకొని, ఖాళీ బిందె నెత్తిన ఎత్తుకొని నిరసన వ్యక్తం చేశారు. కాలనీలో నాలుగు వీధులు ఉంటే, ఒక్క బోరు మాత్రమే ఉందన్నారు. గ్రామాల్లో నేటికీ పూర్తిస్థాయిలో మిషన్ భగీరథ పైపులైన్లు వేయలేదని, గ్రామాల్లో పూర్తిస్థాయిలో మిషన్ భగీరథ పైపు లైన్ వేసి వేసవిలో వచ్చే నీటి ఎద్దడిని నివారించాలన్నారు. రైతులకు రుణమాఫీ, విద్యార్థులకు నిరుద్యోగ భృతి, డబుల్ బెడ్ రూమ్ ఇల్లు, 24 గంటల ఉచిత విద్యుత్తు అందించడంలో ప్రభుత్వం విఫలమైందని, రాబోయే ఎన్నికల్లో ఆ పార్టీకి ఓట్లు అడిగే అర్హత లేదన్నారు. ఇందిరమ్మ కాలనీలో నీటి కొరతతో పాటు వీధి దీపాల ఏర్పాటు, సీసీ రహదారులు, డ్రెయినేజీలు నిర్మాణాలు లేవని, స్థానికులు ఆయన దృష్టికి తీసుకువచ్చారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పోల్లగాని వెంకటేష్ గౌడ్, ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు హరిప్రసాద్, అన్వర్, చక్రి శ్రీనివాసు తదితరులు పాల్గొన్నారు.



దేవాలయ నిర్మాణానికి విరాళం

నవతెలంగాణ-నకిరేకల్

మహాశివరాత్రి సందర్భంగా పట్టణంలోని వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయంలో ఉన్న శివాలయంలో టీపీసీసీ రాష్ట్ర కార్యనిర్వాక కార్యదర్శి దైద రవీందర్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ నిర్మాణానికి రూ. 10,116 ఆర్థిక విరాళం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మెన్ కంచర్ల బ్రహ్మాచారి, యూత్ కాంగ్రెస్ నకిరేకల్ నియోజకవర్గ అధ్యక్షుడు ముద్దం విజయ్, నర్సయ్యచారి, బ్రహ్మాచారి, సభ్యులు పాల్గొన్నారు.



అన్నదానం

నవతెలంగాణ-నాగార్జునసాగర్

తిరుమలగిరి సాగర్ మండలం నాగార్జునపేట గ్రామం సమీపంలో ఉన్న శివాలయం దగ్గర శివరాత్రి పర్వదినం సందర్భంగా ఆలయ కమిటీ, గ్రామ పెద్దల ఆధ్వర్యంలో శనివారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ అన్నదాన కార్యక్రమానికి చుట్టూ ప్రక్కల గ్రామాల నుండి భక్తులు అధికసంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడారు. మహాశివరాత్రి సందర్భంగా ఆలయ కమిటీ, గ్రామ పెద్దలు సహకారంతో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం ఎంతో సంతోషదాయకమన్నారు. ఈ కార్యక్రమంలో నందికొండ కౌన్సిలర్ రమేష్ జి, ఆలయ కమిటీ సభ్యులు రవి నాయక్, లక్ష్మణ్ నాయక్, వెంకటేశ్వర్లు, శంకర్, బ్రహ్మం, మసీదు రాము, ఏడుకొండలు పూజారులు నారోజు ఆచారి, దేవోజ బావోజి, గ్రామ పెద్దలు శివాజీ, మంగ నాయక్, నర్సింహ, మంగత నాయక్, గ్రామ పెద్దలు తదితరులున్నారు.

ఛాయా సోమేశ్వరాలయ ప్రత్యేకతకు గుర్తింపు తేవాలి

- ఆలయాల అభివృద్ధికి నిధులు కేటాయించాలి
- భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి



నవతెలంగాణ-నల్లగొండ

ఎంతో విశిష్టమైన, చరిత్ర కలిగిన పచ్చల, ఛాయా సోమేశ్వరాలయాలకు ఎండోమెంట్ ప్రభుత్వం ప్రత్యేక గుర్తింపు తెచ్చేలా కృషి చేయాలని భువనగిరి ఎంపీ, కాంగ్రెస్ స్టార్ క్యాంపెయినర్ కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. మహాశివరాత్రి సందర్భంగా శనివారం నల్లగొండ పట్టణంలోని పచ్చల, ఛాయా సోమేశ్వరాలయాలను ఆయన సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఛాయా సోమేశ్వరాలయానికి ఎంతో ప్రత్యేకత ఉందని, గర్భగుడిలో శివలింగంపై ఛాయ పడడం అది ఎక్కడి నుంచి వస్తుందో నేటికి అంతుచిక్కని విశిష్టత ఆలయానికి ఉందన్నారు. ప్రభుత్వం ఇలాంటి దేవాలయాలకు నిధులు కేటాయించి అభివృద్ధి చేయాలని సూచించారు. కరోనా సమయంలో ఎంతో మంది చనిపోవడంతో పాటు ఆర్థికంగా, మానసికంగా, శారీరకంగా చితికి పోయారని, మళ్లీ ఇలాంటి విపత్తు భవిష్యత్లో రాకుండా చూడాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నానన్నారు. ప్రజలందరికీ మహాశివరాత్రి శుభాకాంక్షలు తెలిపారు. ఆయన వెంట జూలకంటి సైదిరెడ్డి, వల్లపు శ్రీనివాస్‌రెడ్డి, కార్తీక్, నాగరాజు, ఊశయ్య, వెంకట్‌రెడ్డి, జూలకంటి శ్రీనివాస్, బుర్రి యాదయ్య, రజిత, పెరిక వెంకటేశ్వర్లు, జానీ, గడిగ హిమబిందు, శ్రీనివాస్ తదితరులున్నారు.

అభివృద్ధిని చూసి బీఆర్ఎస్‌లో చేరికలు

- ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు చేస్తున్న సంక్షేమ పథకాలను, జరుగుతున్న అభివృద్ధిని చూసి వివిధ పార్టీల నుంచి బీఆర్ఎస్‌లో చేరుతున్నారని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య తెలిపారు. శనివారం మండల కేంద్రంలో ఉన్న క్యాంపు కార్యాలయంలో కట్టంగూరు మండలం అయిటిపాముల ఎంపీటీసీ-వన్ బెల్లి మహాలక్ష్మి, సుధాకర్ కాంగ్రెస్ నేతలు బీఆర్ఎస్‌లో చేరారు. వారిని ఎమ్మెల్యే గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో గోపగాని జానయ్య, గోపగాని లింగమ్మ, కట్టాఅర్వపల్లి ,బెల్లం నరసింహ, తండు మల్లయ్య, గుండు అశోక్ రెడ్డి, పొడిచేటి సుధాకర్, వట్టిపల్లి వెంకన్న, వార్డు మెంబర్లు, సీనియర్ నాయకులు ఉన్నారు.



ముగిసిన జాతీయస్థాయి కబడ్డీ పోటీలు



నవతెలంగాణ-పెద్దవూర

మండలంలోని చింతపల్లి గ్రామంలో దున్న ఇద్దాదాసు ఆరాదనోత్సవాల సందర్భంగా న్యూకిడ్స్ ఉన్నత పాఠశాల అబ్బాస్ ఎడ్యుకేషనల్ సొసైటీ చైర్మెన్ ఎస్‌కే. అబ్బాస్ ఆధ్వర్యంలోగత ఐదు రోజులుగా నిర్వహిస్తున్న జాతీయ స్థాయి కబడ్డీ పోటీలు శనివారం అట్టహాసంగా ముగిశాయి. ముగింపు వేడుకలకు బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కట్టబోయిన గురువయ్యయాదవ్, అల్లుఅర్జున్ మామ కంచర్ల చంద్రశేఖర్‌రెడ్డి హాజరై క్రీడలను వీక్షించారు. క్రీడాకారులను పరిచయం చేసుకుని మాట్లాడారు. ఈ పోటీలకు జాతీయ స్థాయిలో 18 రాష్ట్రాలకు చెందిన జట్లు పాల్గొనేలా చేయడం అబ్బాస్ ప్రతిభకు నిదర్శనం అన్నారు. లీగ్ అండ్ నాకౌట్ పద్ధతిలో జరిగే ఈ పోటీలకు దేశం నుంచి అనేక మంది జాతీయ అంతర్జాతీయ క్రీడాకారులను పరిచయం చేసిన ఘనత అబ్బాస్‌కే దక్కుతుందన్నారు. ఎక్కడో మారుమూల ప్రాంతాల్లో ఇంత కన్నుల పండుగగా విజయవంతం అవ్వడం సంతోషమని తెలిపారు. ప్రధమ బహుమతి సౌత్ సెంట్రల్ రైల్వే రూ.1,00,000, రెండవ బహుమతి అబ్బాస్ ఎడ్యుకేషన్ సొసైటీ హర్యానా 80,000, మూడవ బహుమతి న్యూ డిల్లీ 60,000, నాలుగవ బహుమతి తమిళనాడు 50000, ఐదవ బహుమతి వెస్ట్ బెంగాల్, 40,000, ఆరవ బహుమతి కర్ణాటక 30,000లు, ఏడవ బహుమతి తెలంగాణ 25,000లు, ఎనిమిదవ బహుమతి ఉత్తరాఖండ్ 20,000 లు, తొమ్మిదవ బహుమతి ఏపీ మిషన్ 15,000 లు, పదవ బహుమతి అమర్ జ్యోతి హర్యాన 10,000 లు ప్రైజ్ మని, షీల్డులు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కబడ్డీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కర్తయ్య, గౌరవ అధ్యక్షులు గార్లపాటి శేఖర్, సర్పంచ్ సుంకిరెడ్డి ప్రభావతి సంజీవ రెడ్డి, ఎంపీటీసీ జ్యోతిక్రిష్ణ, ఉప సర్పంచ్ భారతి కొండలు, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు సుంకిరెడ్డి నారాయణరెడ్డి, గాలి సైదిరెడ్డి, నడ్డి లింగయ్య, సీనియర్ క్రీడాకారులు పల్లెబోయిన సత్యనారాయణ, చిలుకూరు వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.

పేద కుటుంబాలకు సీఎం కేసీఆర్ ఆపద్బాంధవుడు

నవతెలంగాణ-దేవరకొండ

ఆపదలో ఉన్న నిరుపేద కుటుంబాలకు సీఎం కేసీఆర్ ఆపద్బాంధవుడని దేవరకొండ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రామావత్ రవీంద్ర కుమార్ అన్నారు. శనివారం దేవరకొండ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో దేవరకొండ నియోజకవర్గంలోని ఇద్దరికీ రూ. 98 వేలు సీఎంఆర్ఎఫ్ నుంచి మంజూరైన చెక్కులను బాధితులకు అందజేశారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్న బాధితులను కాపాడేందుకు ప్రభుత్వం సీఎం సహాయనిధి కింద చికిత్స కోసం ఆర్థిక సాయం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ మారుపాకుల అరుణ సురేష్ గౌడ్, టీవీఎస్ రెడ్డి, మునుకుంట్ల వెంకటరెడ్డి, ఒడ్డుపల్లి కృష్ణ, బాలు, ఇలియాస్ పటేల్, అంజయ్య ,ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.



గ్రామపంచాయతీ భవనాలకు నిధులు మంజూరు

దేవరకొండ నియోజకవర్గ పరిధిలోని 25 గిరిజన తండాల గ్రామపంచాయతీ భవనాల నిర్మాణానికి నిధులు మంజూరైనట్లు దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ తెలిపారు. శనివారం దేవరకొండ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ వ్యాప్తంగా పలు గ్రామపంచాయతీ నిర్మాణాలకు ప్రతిపాదనలు పంపగా గిరిజన తండాల గ్రామ పంచాయతీల భవనాల నిర్మాణానికి రూ . 5 కోట్లు మంజూరు చేస్తూ జీవో నెంబర్ 32 ద్వారా గిరిజన సంక్షేమ శాఖ నుంచి నిధులు మంజూరు అయ్యాయన్నారు. ప్రతి గ్రామ పంచాయతీ భవనానికి రూ. 20 లక్షల చొప్పున మంజూరైనట్లు తెలిపారు. తండాల గ్రామపంచాయతీ భవనాల నిర్మాణానికి నిధులు మంజూరు చేసిన సీఎం కేసీఆర్‌కు, మంత్రి కేటీఆర్‌కు, గిరిజన సంక్షేమశాఖ మంత్రి సత్యవతి రాథోడ్, జిల్లా మంత్రి జగదీశ్‌రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు.

కేసీఆర్ హయాంలో దేవాలయాలకు మహర్దశ

- ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి

నవతెలంగాణ-నల్లగొండ

కేసీఆర్ హయాంలో పురాతన దేవాలయాలకు మహర్దశ కలిగిందని నల్లగొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి అన్నారు. మహాశివరాత్రి పర్వదిన సందర్భంగా శనివారం పట్టణంలోని ఛాయా, పచ్చల సోమేశ్వరాలయాలను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శివుని ఆజ్ఞ లేనిదే చీమైనా కుట్టదంటారు. అలాంటి దేవ దేవుని సన్నిధిలో భక్తి ప్రపత్తులతో నిష్ఠ నియమాలతో అత్యంత వైభవంగా మహాశివరాత్రి జరుపు కుంటున్నామన్నారు. మొదటిసారిగా నల్గొండ పట్టణ పురవీధుల్లో పచ్చల, ఛాయా సోమేశ్వర నగరోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించినట్లు తెలిపారు. ముఖ్యమంత్రి కేసీఆర్ దత్తత తీసుకున్న ఈ నల్లగొండ నియోజకవర్గంలో దేవాలయాలకు మహర్దశ వచ్చిందని, 10 కోట్ల రూపాయల ఖర్చుతో ఛాయా సోమేశ్వరాలయాన్ని అభివృద్ధి పరుస్తున్నట్టు తెలిపారు. భక్తులకు,మహాశివరాత్రి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ మందడి సైదిరెడ్డి, వైస్ చైర్మెన్ అబ్బగోని రమేష్, ఫ్లోర్ లీడర్ అభిమన్యు శ్రీనివాస్, సింగిల్ విండో చైర్మెన్ ఆలకుంట్ల నాగరత్నం రాజు, కౌన్సిలర్లు.ఆలకుంట మోహన్ బాబు, మాతంగి సత్యనారాయణ, ఎడ్ల శ్రీనివాస్ యాదవ్, గోగుల శ్రీనివాస్ యాదవ్, మారగోని గణేష్, ఊట్కూరు వెంకట్ రెడ్డి, పబ్బు సందీప్, దేవాలయ కమిటీ చైర్మెన్లు, గంట్ల అనంతరెడ్డి, సూర మహేష్, ప్రణాళికా సంఘ సభ్యులు రావుల శ్రీనివాసరెడ్డి, హెరిటేజ్ కమిటీ సభ్యులు జలంధర్ రెడ్డి, పెరిక యాదయ్య కొడదల లింగయ్య, తదితరులు పాల్గొన్నారు.





'మహిళల అక్రమ రవాణాను నిరోధించాలి'

నవతెలంగాణ-చిట్యాల

మహిళల అక్రమ రవాణాను నిరోధించి మానవీయ సమాజాన్ని నిర్మించాలని చైల్డ్ డెవలప్‌మెంట్ ప్రాజెక్ట్ ఆఫీసర్ (సీడీపీవో) కవిత అన్నారు. మండలంలోని ఏపూర్ గ్రామంలో గ్రామ పంచాయితీ కార్యాలయంలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో శనివారం స్వరక్ష డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. నేటి సమాజంలో ఆడపిల్లలు, మహిళలపై జరిగే అఘాయిత్యాలు, అక్రమ రవాణాలో మోసాలు ఎలా జరుగుతున్నవి, వాటి పట్ల తీసుకోవలసిన జాగ్రత్తలను ప్రజ్వల సంస్థ ప్రతినిధులు ప్రొజెక్టర్ సహాయంతో బాలికలు, మహిళలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏసీడీపీవో వెంకటమ్మ, ప్రధానోపాధ్యాయులు సుధాకర్‌రెడ్డి, అంగన్వాడీ టీచర్లు ధనలక్ష్మి, హంసమ్మ, ప్రజ్వల సంస్థ కోఆర్డినేటర్ సురేష్, శ్రావ్య, స్నేహ, చెన్నయ్య పాల్గొన్నారు.

క్రికెట్ పోటీలు ప్రారంభం

నవతెలంగాణ-తిరుమలగిరిసాగర్

తిరుమలగిరిసాగర్ మండలంలోని రాజవరం గ్రామంలో మహా శివరాత్రి పండుగ సందర్భంగా గ్రామస్థాయి క్రికెట్ పోటీలను కాంగ్రెస్ పార్టీ జిల్లా ఆర్గనైజింగ్ జనరల్ సెక్రెటరీ గడ్డం సాగర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడాకారులకు క్రీడా పోటీలలో గెలుపు ఓటములు సహజమేనన్నారు. ఓడిన వారు నిరుత్సాహం పడవద్దని, గెలిచినవారు. కించపరు చొద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు మేరావత్ ముని నాయక్, స్థానిక ఎంపీటీసీ నెమలి శ్రీధర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు నారాయణరెడ్డి, నాగేందర్‌నాయక్, యువజన కాంగ్రెస్ మండల నాయకులు గాలి నవీన్‌రెడ్డి, గ్రామశాఖ అధ్యక్షులు వెంకటేశ్వర్లు, అంజి, పరిపూర్ణ చారి, లతీఫ్, ముక్తార్, సాయి తదితరులు పాల్గొన్నారు.

పేకాట రాయుళ్ల అరెస్టు

- విలేకరుల సమావేశంలో వివరాలు
- వెల్లడించిన సీఐ శివరాంరెడ్డి




నవతెలంగాణ-చిట్యాలటౌన్


చిట్యాల పట్టణానికి సమీపంలో గల కొణతం సత్తిరెడ్డి వ్యవసాయ క్షేత్రంలో యాజమానికి తెలియకుండా పేకాట ఆడుతున్న వ్యక్తులను చిట్యాల పోలీసులు, టాస్క్ ఫోర్సు బృందంతో కలిసి అరెస్టు చేశారు. 12 మంది జూదరులను అరెస్టు చేసి వారి వద్ద నుండి రూ. 3,37,000 ల నగదు 12 సెల్ ఫోన్లు, మూడు కార్లు, రెండు బైకులు స్వాధీనం చేసుకున్నట్లు చిట్యాల సీఐ శివరాంరెడ్డి తెలిపారు. శనివారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన వివరాలు వెల్లడించారు. పట్టుబడిన వారందరూ హైదరాబాద్, నల్లగొండ జిల్లాలోని వేరువేరు మండలాలకు చెందిన వ్యక్తులుగా ఉన్నారు. జిల్లాలోని వేరువేరు ప్రాంతాల్లో పేకాట ఆడుతూ తరచూ వారి స్థావరాలు మార్చుతుంటారని తెలిపారు. ఏ వన్ నిందితుడైన గుంటి కిరణ్ నాయకుడిగా ఉండి అందరికీ ముందుగా పేకాట ఆడే సమయం తేదీ, స్థలం నిర్ణయించి తెలియపరచగా మిగతా వారందరూ అక్కడికి వచ్చి పేకాట ఆడుతుంటారన్నారు. పగిళ్ల రమేష్, అయితగోని భుజంగంగౌడ్, షేక్ మహబూబ్ సుభాని భాష, షేక్ ఉమర్ అలీ, తాడిచెట్టు రాఘవేందర్, గుడిపాటి శ్రీనివాస్, గంజి రవికుమార్, జిన్నే అనంతరెడ్డి, ఇమ్మడి కిరణ్ కుమార్, కామాద్రి సంతోష్, పంగ గోపి, కోలా రాము పట్టుబడిన వారిలో ఉన్నారు. పట్టుబడిన వారిలో కొందరిపై గతంలో జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్లలో, హైదరాబాద్‌లోని పోలీస్ స్టేషన్‌లో కూడా కేసులు నమోదయ్యాయని పేర్కొన్నారు. ఈ విలేకరుల సమావేశంలో ఎస్సై ధర్మ ఏఎస్ఐ నాగిరెడ్డి పాల్గొన్నారు.

పండుగ వాతావరణంలో ఎడ్లపందాలు

నవతెలంగాణ-పెద్దవూర



మండలంలోని చింతపల్లి గ్రామంలో తెలంగాణ తొలి దళిత కవి దున్నాయి ఇద్దాదాసు ఆరాదనోత్సవాలు పురస్కరించుకుని మహాశివరాత్రి సందర్భంగా శనివారం జూనియర్ సైజు విభాగంలో ఎడ్ల పందాలు పండుగ వాతావరణంలో ప్రారంభమయ్యాయి. ఈ పోటీలను బీఆర్ఎస్ రాష్ట్రనాయకులు కట్టబోయిన గురువయ్యయాదవ్, అల్లు అర్జున్ మామ కంచర్ల చంద్రశేఖర్‌రెడ్డి ప్రారంభించారు. ఈ పోటీలకు గుంటూరు, పల్నాడు, ప్రకాశం జిల్లాల నుంచి ఐదు జతలు పాల్గొన్నాయి. ఈపోటీలలో గెలుపొందిన వారికి ప్రైజ్ మనీ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చెన్ను అనురాధ సుందర్‌రెడ్డి, సర్పంచులు సుంకిరెడ్డి ప్రభావతి సంజీవరెడ్డి, ఎంపీటీసీలు జటావత్ జ్యోతిక్రిష్ణ, పులిమాల కృష్ణారావు, ఉప సర్పంచ్ భారతి కొండలు, నడ్డి లింగయ్య, జిల్లా నాయకులు గాలి సైదిరెడ్డి, జంగయ్య, చిలుకూరు వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.



తిరుమలగిరిసాగర్ : మండలంలోని రాజవరం గ్రామంలో మహా శివరాత్రి సందర్భంగా మల్లప్ప స్వామి ఉత్సవాల్లో భాగంగా నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి ఎద్దుల పందాలను శనివారం గ్రామ సర్పంచ్ పోలేపల్లి సైదమ్మ ఆంజనేయులు, ఎంఆర్వో మున్ననూరు వెంకన్న సూర్యాపేట, బొల్లంపల్లి వెంకటరమణ రాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మార్వో మున్నూరు వెంకన్న మాట్లాడుతూ ఈ ఎద్దుల పోటీలు మన సంస్కృతి సాంప్రదాయాలకు అద్దం పడతాయన్నారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండాఎద్దుల పందాలు జరుపుకోవాలన్నారు. ప్రజలు దూరంగా ఉండి ఈ పందాలను తిలకించాలన్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద లక్ష్మయ్య, చింతకాయల నరసింహ, కలకోటి వెంకన్న, మున్నూరు శంకరయ్య, పోలేపల్లి చిన్న మల్లయ్య, పెద్ద మైసయ్య ఇసుక మల్లయ్య, గడ్డమీద నాగార్జున, మద్దిమడుగు మహేష్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

మహిళలకు చీరలు పంపిణీ

నవతెలంగాణ-పెద్దవూర

మండల పరిధిలోని చింతపల్లి గ్రామంలో దున్నాయిద్దాద్దాసు అరదనోత్సవాలు పురస్కరించుకుని మహాశివరాత్రి సందర్భంగా చింతపల్లి గ్రామంలో గుడివద్ద కోలాటం బృందం ప్రజలను తమ కళతో రంజింప చేయుటకుగాను గ్రామ మహిళా కోలాట కళాకారులకు శనివారం ఎంపీపీ చెన్ను అనురాధ సుందర్ రెడ్డి 40 వేలు విలువైన చీరెలు, గజ్జెలు, కోలాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కేసిఆర్ పౌండేశన్ చైర్మెన్, సినీహీరో అల్లు అర్జున్ మామ కంచర్ల చంద్ర శేఖర్‌రెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్రనాయకులు కట్టెబోయిన గురువయ్య యాదవ్, ఎంపీపీ సలహదారులు చెన్ను సుందర్‌రెడ్డి, సర్పంచ్ సుంకిరెడ్డి, ప్రభావతి, సంజీవరెడ్డి, ఎంపీటీసీ జ్యోతి కృష్ణ, నడ్డి లింగయ్య, ఉప సర్పంచ్ కంసాని భారతి, కొండలు తదితరులున్నారు.

ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-మిర్యాలగూడ

ఏడాది క్రితం అస్వస్థత గురై మరణించిన మిర్యాలగూడ ప్రాంతీయ ఆస్పత్రి నర్సు మౌలాలి కుటుంబానికి ఆస్పత్రి వైద్య సిబ్బంది రూ2.50 లక్షలు ఆర్థిక సాయం శనివారం అందజేశారు. ప్రాంతీయ ఆస్పపత్రి సూపరింటెండెంట్ శ్రీనివాస సమరద్ ఆధ్వర్యంలో ఆస్పత్రి సిబ్బంది మృతురాలి తల్లి కసెంబికి చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా సూపరింటెండెంట్ మాట్లాడుతూ...ఎమ్మెల్యే భాస్కరరావు సహకారంతో సిబ్బంది ఆర్థిక సాయం అందజేశారన్నారు.

క్రీడా సామగ్రి బహూకరణ

నవతెలంగాణ-దేవరకొండ

దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పట్టణంలోని 6 వ వార్డు లోని జంగాల కాలనీ యూత్‌కి క్యారం బోర్డు, చెస్ బోర్డు, వాలీబాల క్రీడా సామాగ్రిని శనివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు ఎన్‌వీటీ మాట్లాడుతూ క్రీడాకారులకు, కళాకారులకు, దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ ఎప్పుడు అండగా ఉంటుందని, క్రీడల అభివృద్ధికై క్రీడాస్థలం కోసం ఏర్పాటు కృషి చేస్తున్నట్లు తెలిపారు. అవుట్‌డోర్ స్టేడియం పనులు కొనసాగుతున్నాయని, అతి త్వరలో ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఇండోర్ స్టేడియం పనులకు టెండర్లు పిలిచినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి తాళ్ల శ్రీధర్‌గౌడ్, కోశాధికారి కృష్ణ కిషోర్, భాస్కర్‌రెడ్డి, తాళ్ల సురేష్, వాసు, భాస్కర్, జగదీశ్వరచారి, క్రాంతి, చందునాయక్, రాపోలు నిరంజన్, ఖజా తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా మహా శివరాత్రి వేడుకలు

- చెరువుగట్టులో పోటెత్తిన భక్తజనం

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని శనివారం మండలంలోనీ శివాలయాలు భక్తుల ప్రత్యేక పూజలతో కిక్కిరిసిపోయాయి. మండల వ్యాప్తంగా ఉన్న శివాలయాలలో చెరువుగట్టు, నార్కట్‌పల్లి, జువ్విగూడెం, నక్కలపల్లి గ్రామాలలో ప్రత్యేకంగా ప్రజలు ఉదయానించే పూజలు చేయడం అభిషేకాలులతో పండుగ వాతావరణం సంతరించుకుంది. శివరాత్రి వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి.



చెరువుగట్టులో పోటెత్తిన భక్తజనం..

శ్రీ పార్వతి జడల రామలింగేశ్వర స్వామి ఆలయంలో మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని రాష్ట్ర నలుమూలల నుంచి భక్తులు వేల సంఖ్యలో హాజరయ్యారు. పూజలు ప్రత్యేక అర్చనలతో చెరువుగట్టు దేవస్థానం కిక్కిరిసిపోయింది.

నక్కలపల్లిలో ప్రత్యేక ఉత్సవాలు..

మండల పరిధిలోని నక్కలపల్లి గ్రామంలో గల శ్రీ జల రామలింగేశ్వర స్వామి దేవాలయంలో మహా శివరాత్రి పురస్కరించుకొని ప్రత్యేకంగా వార్షిక బ్రహ్మోత్సవాలను శనివారం నిర్వహించారు. గ్రామంలో ప్రత్యేకంగా నాటకాలు ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు.

నార్కట్‌పల్లిలో భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు

మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని మండల కేంద్రంలో ఉన్న శివాలయంలో ప్రత్యేకంగా ఉదయం నుంచే పూజలు నిర్వహించడం, పట్టణ ప్రజలందరూ ఈ వేడుకల్లో పాల్గొనడంతో ప్రత్యేక పండుగ వాతావరణం నెలకొంది. గత వారం రోజుల నుంచి మహాశివరాత్రి ఉత్సవాల వేడుకలను పురస్కరించుకుని ఆలయాన్ని ప్రత్యేకంగా రంగులతో ముస్తాబు చేశారు. రంగు రంగులవిద్యుత్ దీపాలతో, ప్రత్యేకంగా ఏర్పాటు చేసి, మైకులతో పట్టణమంతా హోరెత్తిపోయింది. రోజు మొత్తం ఆలయ అర్చకులు నిడిగొండ భగవాన్ శర్మ శివరాత్రి ప్రత్యేకతను తెలుపుతూ పూజలు నిర్వహించారు.

కొండమల్లేపల్లి : మహాశివరాత్రి వేడుకలను శనివారం కొండమల్లేపల్లి మండల పరిధిలోని ఆయా గ్రామాలలో ప్రజలు వేకువ జామున లేచి గ్రామాలలో ఉన్న శివాలయాల వద్ద శివలింగాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, మహిళలు, చిన్నారులు, అధిక సంఖ్యలో పాల్గొని పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా చింతకుంట్ల గ్రామంలో ఎంపీపీ దూదిపాల రేఖ శ్రీధర్ రెడ్డిలు కుటుంబ సమేతంగా కలిసి శివాలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆదేవిధంగా కొండమల్లేపల్లి గ్రామంలో సర్పంచ్ కుంభం శ్రీనివాస్ గౌడ్, శివాలయం వద్ద శివలింగానికి పాలాభిషేకం, నెయ్యి అభిషేకం చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

నకిరేకల్ : మహా శివరాత్రి హిందూ మతంలో అత్యంత ముఖ్యమైన పండుగల్లో మహాశివరాత్రి పర్వదినం ఒకటిగా పరిగణించబడుతుందని, ఆ పరమశివుడి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని స్థానిక ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ఆకాంక్షించారు. శనివారం మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా నకిరేకల్ పట్టణంలోని శ్రీ రామలింగేశ్వర దేవాలయంలో ప్రజా ప్రతినిధులు, నాయకులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.


ఇటుకుల పహాడ్‌లో కోమటిరెడ్డి పూజలు

శాలిగౌరారం మండలం ఇటుకుల పహాడ్ గ్రామంలో మహాశివరాత్రి సందర్భంగా శనివారం భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి గ్రామంలోని శివాలయంలో స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ నాయకుడు కొండూరు నాగరాజు మృతి చెందగా ఆయన భార్యకు రూ. లక్ష ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ రాష్ట్ర కార్యనిర్వాక కార్యదర్శి దైద రవీందర్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు డాక్టర్ వడ్డేపల్లి రవి, కాంగ్రెస్ పార్టీ నార్కెట్‌పల్లి మండల అధ్యక్షుడు బత్తుల ఉషయ్య కేతేపల్లి పీఏసీఎస్ చైర్మెన్ బోళ్ల వెంకట్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ గాజుల సుకన్య శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు సమరంరెడ్డి, వడ్డే భూపాల్ రెడ్డి, సర్పంచ్ సైదులు పాల్గొన్నారు.



చండూరు : మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని శనివారం స్థానిక కోట మైసమ్మ, శివాలయంలో మున్సిపల్ చైర్ పర్సన్ తోకల చంద్రకళ వెంకన్న ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆమె స్వగృహంలో శివ పార్వతి కళ్యాణ మహోత్సవం చేశారు. స్థానిక సుబ్రమణ్య స్వామి, ఆంజనేయ, మార్కండేయ దేవాలయంలో భక్తులు తెల్లవారుజాము నుండి పూజా కార్యక్రమలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తేలు కుంట్ల చంద్రశేఖర్, తేలుకుంట్ల రాజకుమారి, సముద్రాల ఉమారాణి, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

కేతపల్లి : ఆధ్యాత్మికతతో ప్రశాంతత లభిస్తుందని రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్, నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా శనివారం కేతేపల్లీ మండలంలోని ఇనుపాముల గ్రామంలో ఉన్న శ్రీ పచ్చల పార్వతి సోమేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలకు మహాశివరాత్రి శుభాకాంక్షలు తెలియజేశారు. చెరుకుపల్లిలో నూతనంగా ఏర్పాటు చేసిన ధ్వజస్తంభం ఆరోహణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. మండలంలోని గ్రామాలలో శివాలయాల్లో ప్రజలు భక్తిశ్రద్ధలతో పూజలు అభిషేకాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ బొప్పని స్వర్ణలత మార్కెట్ కమిటీ చైర్మెన్ కొప్పుల ప్రదీప్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మారం వెంకట్ రెడ్డి, ఇనుపాముల గ్రామ సర్పంచి జాల వెంకటరెడ్డి, శివాలయ చైర్మెన్ కాను యాదగిరి, ధర్మకర్తలు, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, పలువురు బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.


అనుదినం జనస్వరం

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

సూర్యాపేట

3

ఆదివారం 19 ఫిబ్రవరి 2023

బచ్చలకూర మదార్ దారుణహత్య

• వివరాలు వెల్లడించిన సీఐ అంజనేయులు

నల్లగొండడెస్క్:మునగాల మండల పరిధిలోని నేలమర్రి గ్రామానికి చెందిన బచ్చులకూర మదారు (52) దారుణ హత్యకు గురైయ్యారు. మునగాల సీఐ ఆంజనేయులు శనివారం హత్యకు గల వివరాలను వెల్లడించారు. పాత కక్షలను దృష్టిలో వుంచుకొని అదే గ్రామానకి చెందిన బచ్చులకూర సంజీవ ఈ నెల16 న మదార్‌పై కర్రలతో దాడి చేశారు. దీంతో మదార్ తలపై బలమైన గాయాలయ్యాయి.చికిత్స కోసం హైదరాబాద్ తరలిస్తుండగా మదార్ మృతి చెందినట్లు తెలిపారు. ఈ విష యమై మృతుని కుమారుడు నాగార్జున ఫిర్యాదు మేరకు కేసు చేస్తున్నట్లు తెలిపారు. మృతికి కారణమైన వారిని త్వరలో అరెస్టు చేస్తామని తెలిపారు.



స్థల దాతకు ఘనసన్మానం

నవతెలంగాణ-నూతనకల్



మండలకేంద్రంలో పోలీస్‌స్టేషన్ నిర్మాణానికి కొన్నేండ్ల కింద రూ.3 కోట్ల విలువ చేసే రెండెకరాల భూమిని విరాళంగా ఇచ్చిన మండలపరిధిలోని చిల్పకుంట్ల గ్రామానికి చెందిన ప్రవాస భారతీయుడు డాక్టర్ మర్రి సత్యనారాయణ రెడ్డికి శనివారం ఎస్సై ప్రసాద్ పోలీస్‌స్టేషన్‌లో శాలువాతో ఘనంగా సన్మానం చేశారు.ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ స్థలదాతగా ముందుకు రావడంతో వసతులు కలిగిన భవనం అందుబాటులోకి వచ్చిందని పేర్కొన్నారు. దాతల సహకారంతో ప్రభుత్వ సంస్థలు అభివృద్ధి చెందుతున్నాయన్నారు.ఈ కార్యక్రమంలో ఏఎస్సై వెంకటేశ్వర్లురెడ్డి, పోలీసులు పాషా, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.



సూర్యాపేటలో...

ప్రజాపంథా ఆవిర్భావ దినోత్సవాన్ని జయప్రదం చేయండి

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

ఈనెల 22న సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా మొదటి ఆవిర్భావ దినోత్సవాన్ని జయప్రదం చేయాలని ప్రజా పంథా సూర్యాపేట డివిజన్ కార్యదర్శి కొత్తపల్లి రేణుక కోరారు.శనివారం జిల్లాకేంద్రంలోని విక్రమ్‌భవన్‌లో కరపత్రాన్ని ఆమె విడుదల చేసి మాట్లాడారు.అనునిత్యం ప్రజల మధ్య ఉంటూ ప్రజాసమస్యల పరిష్కారం కోసం పోరాడాలంటే జనత ప్రజాస్వామిక విప్లవ అవసరమని, ఆ దారిలో పయనిం చాలన్నారు. ప్రజాపంథా సరికొత్త విధానంతో 2022 ఫిబ్రవరి 22న ఆవిర్భవిం చిందన్నారు.ప్రజలకు గత సిద్ధాంతాలతో అందుబాటులో లేకుండా వివిధ పేర్లతో ప్రజలను మోసం చేస్తూ కాల గమనంలో కానరాకుండా పోతున్న వివిధ విప్లవపార్టీల దారిలో పోకుండా నూతన విధానాన్ని ఆలోచించి నూతనత్వం తోటి అనునిత్యం ప్రజల్లో ఉంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌టీయూ జిల్లా కార్యదర్శి రామోజీ, పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షులు పుల్లూరి సింహాద్రి, ప్రజాపంథా పట్టణ కార్యదర్శి గులాం, నాయకులు జీవన్,వాజిద్, సైదులు,సతీష్ పాల్గొన్నారు.

తుంగతుర్తి: మండలకేంద్రంలో సీపీఐ(ఎంఎల్)ప్రజాపంథా ఆవిర్భావ దినోత్సవానికి సంబంధించిన కరప్రతాన్ని ఆ పార్టీ జిల్లా నాయకులు ఎర్రఅఖిల్‌కుమార్ విడుదల చేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు కాసర్ల దుర్గయ్య, ఈర్జల వెంకన్న, గొడ్డలి నర్సయ్య కందుకూరి కొండయ్య, వేర్పులకర్నాకర్, పరుశరామ్ పాల్గొన్నారు.

చలో కలెక్టరేట్‌ను జయప్రదం చేయండి

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

డ్వాక్రా మహిళలకు వడ్డీలేని రుణాలు అందజేసి అభయహస్తం అమలు చేయాలని ఈనెల 23న పీఓడబ్ల్యూ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా చలో కలెక్టరేట్‌ను జయప్రదం చేయాలని పీఓడబ్ల్యూ రాష్ట్ర నాయకులు కొత్తపల్లి రేణుక పిలుపునిచ్చారు.శనివారం విక్రమ్‌భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆమె మాట్లాడారు.డ్వాక్రా మహిళలకు సీఎం కేసీఆర్ ప్రభుత్వం చేస్తున్న మోసాన్ని ప్రతిఒక్కరూ వ్యతిరేకించాలన్నారు.రాష్ట్రంలో సుమారు 60 లక్షలకు పైగా డ్వాక్రా మహిళలు తమ కష్టార్జితంతో రూ.వేల కోట్లతో బ్యాంకులో జమ చేసి ప్రతినెలా వారంలోపు 12శాతం వడ్డీ చెల్లిస్తున్నారన్నారు.ఒక్కపూట వడ్డీ ఆలస్యమైనా రుణాలివ్వరనే భయంతో కడుతుంటే రాష్ట్ర ప్రభుత్వం మాత్రం తిరిగి వడ్డీ డబ్బులివ్వకుండా నిర్లక్ష్యం చేస్తుందన్నారు.2021-22లో రూ.3 వేల కోట్లు బడ్జెట్ కేటాయించి రూ.200 కోట్లు మాత్రమే విడుదల చేశారన్నారు.దాదాపు 20 లక్షల మంది మహిళలు 600 కోట్ల రూపాయలు ప్రభుత్వ ఖజానాలో పెట్టారని, ఏండ్లు గడుస్తున్నా తిరిగి డబ్బులు ఇవ్వకుండా కాలమెళ్లదీస్తున్నారన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షురాలు చంద్రకళ, జయమ్మ రేణుక, సంతోషి, కవిత పాల్గొన్నారు.

ప్రజా వ్యతిరేక విధానాలపై రాజీలేని పోరాటాలు

• సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు మల్లులక్ష్మీ

నవతెలంగాణ-సూర్యాపేట

కేంద్రంలో మోడీ ప్రభుత్వం అవలంబిస్తున్న కార్పొరేట్ అనుకూల విధానాలు, ప్రజావ్యతిరేక విధానాలపై రాజీలేని పోరాటాలు నిర్వహిస్తామని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు మల్లు లక్ష్మీ అన్నారు.శనివారం స్థానిక ఎంవీఎన్ భవనంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు అధ్యక్షతన నిర్వహించిన జిల్లా కార్యదర్శివర్గసభ్యుల సమావేశంలో ఆమె మాట్లాడారు. కేంద్రంలో అధికారంలో ఉన్న మోడీ ప్రభుత్వం బడా కార్పొరేట్‌శక్తులకు పెద్దపీట వేస్తూ పేద, మధ్య తరగతి ప్రజల ప్రయోజనాలను దెబ్బతీస్తుందన్నారు.దేశంలో పెట్టుబడిదారులకు పన్నుల రేట్లలో ప్రభుత్వం రాయితీలు కల్పిస్తూ పేద మధ్యతరగతి వర్గాలపై భారాలు మోపడం దుర్మార్గమన్నారు.కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం మతోన్మాదాన్ని పెంచి పోషిస్తూ ప్రజాస్వామ్యాన్ని అవహేళన చేసే విధంగా పాలన కొనసాగిస్తుందన్నారు.ప్రధానమంత్రి మోడీ తన అనుచరులైన ఆధాని సంస్థలపై చర్యలు తీసుకోకుండా ప్రశ్నించేశక్తుల మీద దాడులు చేయడం దారుణమని పేర్కొన్నారు.దేశవ్యాప్తంగా చర్చ జరుగుతున్న ఆధాని హిండెన్ బర్గ్ వ్యవహారంపై విచారణ పారదర్శకంగా లేదని సుప్రీంకోర్టు వ్యాఖ్యానించినా కేంద్రం పట్టించుకోవట్లేదని ధ్వజమెత్తారు.స్టాక్ మార్కెట్ రంగంలో ఆధాని షేర్ల ధరల మాయాజాలానికి పాల్పడి షేర్ మార్కెట్ కుప్పకూలిపోయినా ప్రధాని స్పందించకపోవడాన్ని తప్పుబట్టారు.ప్రపంచవ్యాప్తంగా అనేకమంది మేధావులు భారతదేశంలో జరుగుతున్న పరిణామాలను గమనిస్తూ దేశంలో ప్రజాస్వామ్య పాలన కొనసాగడం లేదని వ్యాఖ్యానిస్తున్నారని తెలిపారు.కులాల, మతాల పేరుతో దేశంలో విద్వేషాలను రెచ్చగొడుతూ కాలమెళ్లదీస్తున్న బీజేపీ విధానాలను ప్రతిఘటించడం కోసం పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా జాతాలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు.మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న నయా ఉదారవాద, మతోన్మాద విధానాలపై ప్రజలను చైతన్యం చేస్తామన్నారు.దేశంలోని ప్రజల హక్కులను,దేశ భవిష్యత్‌ను కాపాడడం కమ్యూనిస్టులతోనే సాధ్యమని తెలిపారు.పేద ,మధ్య తరగతి వర్గాల ప్రజలకు వ్యతిరేకంగా పాలన కొనసాగిస్తున్న బీజేపీ ప్రభుత్వ విధానాలపై జరిగే పోరాటంలో ప్రజలు కలిసి రావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు,కోటగోపి, చెరుకు ఏకలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న మల్లు లక్ష్మీ



కేంద్ర ప్రభుత్వ విధానాలను ఎండగట్టాలి

• సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్‌రెడ్డి

నవతెలంగాణ-చిలుకూరు

కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలను ఎండగట్టాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్‌రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని కొండాపురం గ్రామంలో కనకదుర్గమ్మ జాతర సందర్భంగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కనకదుర్గమ్మ కృపతో గ్రామంలోని ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాల వలన రాబోవు తరాలకు భారీ నష్టం జరుగుతుందన్నారు. కేంద్రంలో ఉన్న బీజేపీ మతాలను రెచ్చగొడుతూ పబ్బం గడుపుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నెమ్మది వెంకటేశ్వర్లు, మేదరమెట్ల వెంకటేశ్వర్లు, వేనేపల్లి వెంకటేశ్వరరావు, మిట్టగనపుల ముత్యాలు, నారసాని వెంకటేశ్వర్లు, నాగాటి చిన రాములు, పిల్లి వీర మల్లు, ఎగ్గడి లింగయ్య, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

కాంగ్రెస్ వర్సెస్ బీఆర్ఎస్

నవతెలంగాణ-పెన్‌పహాడ్

మండల పరిధిలోని నారాయణగూడెం గ్రామంలో ఫ్లెక్సీల పంచాయతీకి శనివారం తెరలేసింది. శివరాత్రి సందర్భంగా గ్రామంలో సర్పంచ్, పాలకవర్గం, గ్రామంలోని కాశీ విశ్వేశ్వర అన్నపూర్ణ సమేత భక్త ఆంజనేయ ఆలయ కమిటీలు రెండు ఫ్లెక్సీలు వేశారు. అందులో అధికారికంగా పాలకవర్గం, ఆలయ కమిటీ ఫ్లెక్సీలు వేసి అందులో నల్లగొండ ఎంపీ ఉత్తమ్ కుమార్‌రెడ్డి ఫోటోలు వేయకపోవడంతో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నారాయణ ప్రవీణ్‌రెడ్డి అధికారికంగా ఫ్లెక్సీలు వేసి అందులో ఎంపీ ఫోటోలు లేకుండా ఎలా వేస్తారని ప్రశ్నించారు. ఎంపీ ఫోటో లేకుండా పాలకవర్గం పేరున ఫోటోలు వేయడం కాక పదవులలో లేని బీఆర్ఎస్ నాయకుల ఫోటోలు గ్రామానికి సంబంధం లేని వారి ఫోటోలు వేశారని పాలక వర్గం పేరున అలా ఎలా వేస్తారని ఆరోపించారు. దేవాలయానికి అందరూ కలిసి చందాలు ఇస్తేనే ఆలయం పుర్తయ్యిందన్నారు. అలాంటప్పుడు పార్టీలకు సంబంధం లేకుండా పదవులు ఉన్న వారి ఫోటోలు మాత్రమే పెట్టాలన్నారు. దీనిపై కలెక్టర్‌కు ఫిర్యాదు చేయనున్నట్లు ప్రవీణ్ రెడ్డి తెలిపారు.



శివనామస్మరణతో మార్మోగిన శివాలయాలు



చివ్వెంలలో..

నవతెలంగాణ-చివ్వెంల

మండలకేంద్రంలోని శివాలయానికి శనివారం భక్తజనం పోటెత్తారు.భక్తులు కుటుంబ సమేతంగా వచ్చి స్వామివారి దర్శనం కోసం గంటల తరబడి క్యూలైన్‌లో నిల్చున్నారు.బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు, వైస్ఎంపీపీ జూలకంటి జీవన్‌రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

మోతె : మండలంలోని శివాలయాలు శివరాత్రి సందర్భంగా భక్తులతో కిటకిటలాడాయి. కూడలిలో ఉన్న సంగమేశ్వర స్వామి దేవాలయానికి భక్తులు పోటెత్తారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ నియోజకవర్గ నాయకులు, ఎమ్మెస్ కళాశాల కరస్పాండెంట్ పందిరినాగిరెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు శీలం సైదులు,సర్పంచ్ పొనుగోటి నర్సింహారావు, బీఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షులు ఎస్‌కె.జానిపాషా, కాంగ్రెస్ నాయకులు ఉసిరికాయల రవిబాబు,కాంగ్రెస్ మండల యూత్ అధ్యక్షులు గంగర బోయిన బాలకృష్ణ, రామాచారి, శంకర్, వీరసామ కిషన్ పాల్గొన్నారు.

నేరేడుచర్ల: మండలంలోని సుప్రసిద్ధ పురాతన శివాలయం శ్రీ, భృగుమాలిక సోమప్ప సోమేశ్వర ఆలయాన్ని శనివారం ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి సతీసమేతంగా దర్శించారు.మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని మండలంలోని శైవ క్షేత్రాలు శివనామస్మరణతో మారుమోగాయి. అంతకుముందు ఆలయ అర్చకులు ఇటువంటి


నేరేడుచర్లలో...

శ్రీనివాస శాస్త్రి ఎమ్మెల్యే దంపతులకు పూర్ణకుంభంతో ఆలయంలోకి స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే దంపతులు ప్రత్యేక పూజలు,అభిషేకాలు నిర్వహించారు. పట్టణంలోని శ్రీ అన్నపూర్ణ సమేత విశ్వేశ్వర ఆలయాన్ని ఎమ్మెల్యే దంపతులు దర్శించి పూజలు నిర్వహించారు. ఆలయచైర్మెన్ రాచకొండ శ్రీనివాసరావు ఎమ్మెల్యే దంపతులను శాలువాలతో సన్మానించి ఆలయ మెమొంటోని అందజేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నేరేడుచర్ల పట్టణ అధ్యక్షురాలు చల్లా శ్రీలతరెడ్డి, నేరేడుచర్ల మున్సిపల్ చైర్మెన్ చందమల్ల జయబాబు, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు అరిబండి సురేష్‌బాబు, జిల్లా నాయకులు చింతకుంట్ల సోమిరెడ్డి, ఎంపీపీ జ్యోతి, వైస్ఎంపీపీ తాళ్లూరి లక్ష్మీనారాయణ, చిల్లేపల్లి పీఏసీఎస్ చైర్మెన్ అనంత్ శ్రీనివాస్‌గౌడ్, నాయకులు చిత్తలూరు సైదులు, ఘంటా సైదులు, గుర్రం మార్కండేయయులు పాల్గొన్నారు.

అదేవిధంగా నేరేడుచర్ల లో శివాలయాలు శివనామస్మరణతో మార్మోగాయి. నేరేడుచర్ల మండలం బూర్గులతండా, సోమారం గ్రామపంచాయతీ పరిధిలోనీ మూసీ నది ఒడ్డున ఉన్న ప్రముఖ శైవక్షేత్రం శ్రీ భృగు మాలిక సోమేశ్వర దేవాలయంలో తెల్లవారుజాము నుండే భక్తులు మూసీ నదిలో పుణ్యస్నానాలు ఆచరించి, శ్రీ సోమేశ్వర స్వామి దర్శనానికి భక్తులు బారులు తీరారు. లయన్స్ క్లబ్, వాసవి క్లబ్ ఆధ్వర్యంలో భక్తులకి అల్పాహారం, మజ్జిగ పంపిణీ చేశారు.నల్గొండ ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి, బీఆర్ఎస్ మాజీ నియోజకవర్గ ఇన్‌చార్జి కాసోజు శంకరమ్మ, శ్రీభృగు మాలిక సోమేశ్వర స్వామికి అభిషేకం, ప్రత్యేకపూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు.వీరికి సోమప్ప ఆలయ కమిటీ సభ్యులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో సోమప్ప దేవాలయ కమిటీ చైర్మెన్ రాచకొండ శ్రీనివాసరావు, మున్సిపల్ చైర్మెన్ జయబాబు,బీఆర్ఎస్ పట్టణ, మండల అధ్యక్షులు చల్లా శ్రీలతరెడ్డి, అరిబండి సురేష్‌బాబు,ఎంపీపీ లకుమల్ల జ్యోతిభిక్షం, జెడ్పీటీసీ రాపోలునర్సయ్య, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కొనతం చిన్నవెంకటరెడ్డి, వైస్ ఎంపీపీ తాళ్లూరి లక్ష్మీ నారాయణ, పీఏసీఎస్ చైర్మెన్లు అనంతు శ్రీనివాస్‌గౌడ్, శాఖమూరి శ్రీకాంత్, తహసీల్దార్ సరిత, ఎంపీడీఓ శంకరయ్య, ఎస్సై నవీన్‌కుమార్, సర్పంచ్ రోజా నాగునాయక్, చిత్తలూరి సైదులు, గంటసైదులు పాల్గొన్నారు.

తిరుమలగిరి : మున్సిపాలిటీ పరిధిలో ఉన్నటువంటి మూడవ వార్డు కోటిలింగాలకాలనీ శివాలయం, గణపతి దేవాలయాల్లో బీఆర్ఎస్ మండలఅధ్యక్షులు సంకేపల్లి రఘునందన్‌రెడ్డి ప్రత్యేకపూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో నాయకులు మహేశ్వరం సందీప్‌నేత, వార్డు సభ్యులు ఏనుగుల నాగన్న, మల్లేష్, సింగారపు స్వామి, లింగమల్లు తదితరులు పాల్గొన్నారు.

అదేవిధంగా మండలంలోని మున్సిపాలిటీ, రూరల్ పరిధిలోని కోటిలింగాల కాలనీలోని మంచులింగ దర్శనం, వినాయక దేవాలయం, గుండెపురి గ్రామ శివాలయం, జలాల్‌పురం గ్రామంలో గల కాకతీయుల కాలం నాటి శివాలయాలు సందర్శించి ప్రత్యేకపూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కొమ్మినేని సతీష్‌కుమార్, బర్ల వెంకన్న, తెడ్డు భాస్కర్, కొమ్మినేని ప్రవీణ్‌కుమార్, జయచందర్, నాని తదితరులు పాల్గొన్నారు.

తుంగతుర్తి: మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని వివిధ గ్రామాల్లోని ఆలయాలు శివనామ స్మరణతో మార్మోగిపోయాయి. అభిషేక ప్రియుడైన భోళాశంకరుడికి భక్తులు మహాన్యాస రుద్రాభిషేకాలు, అర్చనలు, పూజలు, శివపార్వతుల కల్యాణోత్సవాలను,పాలు,తేనె, నెయ్యి, పంచ ద్రవ్యాలతో అభిషేకాలు నిర్వహించారు. ఆలయాలన్నింటిని విద్యుత్ దీపాలతో అలంకరించారు. ఉదయం నుండి ఆలయానికి భక్తుల తాకిడి పెరిగింది. ఓం నమశ్శివాయ.. శంభో శంకర.. హర హర మహాదేవ అంటూ భక్తి పారవశ్యంతో భక్తులు చేసిన శివనామస్మరణలతో శివాలయాలు మారుమ్రోగాయి. శివ భక్తులు జాగరణ ఉపవాస దీక్షల సందర్భంగా ఆలయాలలోనే సమయం కేటాయించడం జరుగుతుంది. ఈ సందర్భంగా ప్రతి ఒక్కరూ భక్తిశ్రద్ధలతో ఆధ్యాత్మిక భావాన్ని పెంచుకోవాలని మార్కెట్ కమిటీ చైర్మెన్ పులుసు యాదగిరి అన్నారు. ఈ కార్యక్రమంలో ఆ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు. కొత్తగూడెం శివాలయంలో దొనకొండ రమేష్ ప్రత్యేక పూజలు నిర్వహించారు.

సూర్యాపేటరూరల్: చారిత్రాత్మక చరిత్ర కలిగిన పిల్లలమర్రి శివాలయాల్లో మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా శివాలయాల్లో భక్తులు పోటెత్తారు. శివనామస్మరణలతో పిల్లలమర్రి ప్రాంతం మారుమోగింది.పిల్లలమర్రి శివాలయాలను రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి,ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్,సందర్శించి ప్రత్యేకపూజలు చేశారు. ఉదయం 4 గంటలకు మహన్యాస పూర్వక రుద్రాభిషేకం,ఎరకేశ్వర స్వామి,త్రికుటేశ్వర స్వామి వారి ఆలయాలలో, మధ్యాహ్నం 1.30 గంటలకు భక్తులు స్వహస్తాలతో అభిషేకాలు, సాయంత్రం 5 గంటలకు ధ్వజారోహణ బసవ ముద్ద,రాత్రి లింగోద్భవ కాలంలో దేవతామూర్తుల కళ్యాణం నిర్వహించారు.పిల్లలమర్రి శివాలయాలకు పెద్ద ఎత్తున భక్తుల తాకిడి పెరగడంతో,సూర్యాపేట సీఐ సోమనారాయణ సింగ్, సూర్యాపేట రూరల్ ఎస్ఐ అర్ సాయిరాం ఆధ్వర్యంలో భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటుచేశారు. పిల్లలమర్రి శివాలయాల్లో బందోబస్తు తీరును పరిశీలించి అనంతరం శివాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పెన్‌పహాడ్ :మండలంలోని శివాలయాలన్ని శనివారం మహాశివరాత్రి సందర్భంగా శివ నామస్మరణతో మార్మోగాయి. మండల పరిధిలోని నాగులపహాడ్ గ్రామంలోని కాకతీయుల నాటి శ్రీశ్రీశ్రీ త్రికూటేశ్వర ఆలయంలో, అనంతారం, పెన్ పహాడ్ శంభూలింగేశ్వర ఆలయాలు, లింగాల గ్రామంలో పార్వతి సమేత భక్తంజనేయ, నారాయణగూడెం గ్రామంలో కాశీ విశ్వేశ్వర అన్నపూర్ణ భక్త ఆంజనేయ ఆలయాలు భక్తుల రాకతో కిటకిటలాడాయి. నాగులపహాడ్ శ్రీశ్రీశ్రీ త్రికూటేశ్వర ఆలయం పురాతన ఆలయం కావడం, కోరిన కోర్కెలు వెంటనే తీర్చే పేరు ఉండడంతో ఎన్నడూ లేని విధంగా పక్క జిల్లాల నుండి కూడా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనడంతో దర్శనానికి అధిక సమయం పట్టింది. కాగా నాగులపహాడ్ ఆలయంలో భక్తుల సౌకర్యార్థం ఉత్సవ కమిటీ అన్ని ఏర్పాట్లు చేశారు. దర్శనానికి వచ్చిన ముఖ్యులను, ప్రముఖులను ఉత్సవ కమిటీ చైర్మెన్ సంకరమద్ది నిరంజన్‌రెడ్డి, గౌరవ అధ్యక్షుడు కొండ జానకిరములు ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు సన్మానించారు. రాత్రి అన్ని ఆలయాల్లో శివపార్వతుల కళ్యాణం నిర్వహించారు. నేడు అన్నదాన కార్యక్రమం నిర్వహించనున్నట్లు కమిటీలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రాయిలి లక్ష్మీశ్రీనివాస్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు దొంగరి యుగంధర్, నారాయణగూడెం కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షుడు నారాయణ ప్రవీణ్ రెడ్డి, బీఆర్ఎస్ జిల్లా నాయకుడు సంకరమద్ది శ్రవణ్ రెడ్డి, ఎదుల్ల శివకృష్ణరెడ్డి, బాణాల విజయ్, ఒగ్గు సతీష్, ఉత్సవ కమిటీ సభ్యులు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

అదేవిధంగా మండల పరిధిలోని నాగులపహాడ్ గ్రామంలోని శ్రీశ్రీశ్రీ త్రికూటేశ్వర ఆలయంలో కాంగ్రెస్ పార్టీ నారాయణగూడెం గ్రామశాఖ అధ్యక్షుడు నారాయణ ప్రవీణ్‌రెడ్డి, బీఆర్ఎస్ జిల్లా నాయకులు సంకరమద్ది శ్రవణ్‌రెడ్డి మహాశివరాత్రి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ఉత్సవ కమిటీ చైర్మెన్ సంకరమద్ది నిరంజన్‌రెడ్డి, గౌరవ అధ్యక్షుడు కొండ జానకిరాములు ప్రవీణ్‌రెడ్డి, శ్రవణ్ రెడ్డిలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లక్ష్మి శ్రీనివాస్, ఉత్సవ కమిటీ సభ్యులు ఎపూరి నగేష్, మచ్చ భిక్షయ్య, ఒగ్గు సతీష్, పోగుల జాను, గాజుల శ్రవణ్, తెలంగాణ జన సమితి జిల్లా అధ్యక్షుడు మాంద్ర మల్లయ్య, బాణాల విజయ్ కుమార్, ఎదుళ్ళ శివకృష్ణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
యాదాద్రిభువనగిరి
4
ఆదివారం 19 ఫిబ్రవరి 2023



గొంగిడి ఫౌండేషన్ ఆర్థికసాయం

నవతెలంగాణ-రాజపేట

రాజాపేట మండల కేంద్రానికి చెందిన మల్యాల బాలయ్య ఇటీవల అనారోగ్యంతో మృతిచెందడం జరిగింది. వారి కుటుంబానికి గొంగిడి ఫౌండేషన్ ద్వారా 5000 రూపాయలు ఆర్థికసాయం అందజేశారు.ఈ కార్యక్ర మంలో సందుల భాస్కర్‌గౌడ్, కాకర్ల ఉపేం దర్ తిరు మలేష్ ,శ్రీశైలం, జస్వంత్ తదితరు పాల్గొన్నారు..



ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-రాజపేట

రాజాపేట పట్టణకేంద్రానికి చెందిన అంబేద్కర్‌నగర్‌లో మాల్యాల బాలయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. వారి కుటుంబానికి జైశ్రీరామ్ ఫౌండేషన్ తరపున రూ.5వేల ఆర్థిక సాయం అందజేశారు.ఈ కార్య క్రమంలో ఫౌండేషన్ సభ్యులు చింతల కోటయ్య, సంగం మధు, ఎర్రగోకుల వినోద్, కోయ మధు, ఎర్రచిన్న, గద్ద లక్ష్మణ్, ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.





ప్రసాద్‌పై పీడీయాక్టు కేసు నమోదు చేయాలని ఫిర్యాదు

నవతెలంగాణ-అడ్డగూడూర్

భారతరాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసి సోషల్ మీడియాలో, యూట్యూబ్ లలో ప్రచారం చేసిన హమారా ప్రసాద్‌పై చట్టపరమైన చర్యలు తీసుకొని పీడీ యాక్ట్ కేసు నమోదు చేయాలని మాల మహానాడు తుంగతుర్తి నియోజకవర్గ అధ్యక్షులు ఎలిజాల ప్రవీణ్ శనివారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రసాద్‌ను దేశద్రోహిగా భావించడంతో పాటు బెయిల్ కూడా రాకుండా శిక్షించాలని కోరారు.ఫిర్యాదు చేసిన వారిలో కురుమిళ్ల కర్నాకర్, బోడ సామేల్, నవీన్,సుధాకర్, ప్రసాద్ ఉన్నారు

బునాదిగానికాలువను ఎప్పటిలోపు పూర్తి చేస్తారో ప్రకటించాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్

నవతెలంగాణ-ఆత్మకూర్‌ఎం

బునాదిగాని కాలువ పనులను ఎప్పటిలోపు పూర్తి చేస్తారో ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీతమహేందర్‌రెడ్డి వెంటనే స్పష్టమైన ప్రకటన చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి. జహంగీర్ డిమాండ్ చేశారు.మండలకేంద్రశివారులోని బునాదిగాని కాలువను సీపీఐం(ఎం)జిల్లా నాయకత్వం శనివారం సందర్శించి పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో 98 కిలోమీటర్ల మేర ఉన్న బునాదిగాని కాలువ బీబీనగర్, భువనగిరి, వలిగొండ, మోటకొండూరు, ఆత్మకూరుఎం, మోత్కూర్, అడ్డగూడురు మండలాల్లో ప్రవహిస్తుందన్నారు.కాల్వ పనులు పూర్తయితే ఆయా మండలాల్లోని రైతాంగానికి సాగునీరు అందుతుందన్నారు.మూసీ నీటికి బదులుగా గోదావరి నీటిని బస్వాపురం రిజర్వాయర్ నుండి తీసుకొచ్చి పహీల్వాన్‌పురం చెరువును మినీ రిజార్వాయర్ చేసి, బునాదిగాని కాలువకు అనుసంధానం చేయాలన్నారు.తద్వారా ప్రజలకు తాగు, సాగు నీరందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.బునాదిగాని కాల్వ పనులు ఎప్పటిలోపు పూర్తి చేస్తారో ప్రభుత్వం స్పష్టమైన ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు.లేనిపక్షంలో పార్టీ ఆధ్వర్యంలో పాదయాత్ర చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు గూడూరు అంజిరెడ్డి, సంగు నరేందర్,జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాటూరి బాలరాజుగౌడ్, కల్లూరిమల్లేశం, జిల్లా కమిటీ సభ్యులు గడ్డం వెంకటేశం, మండల కార్యదర్శి వేములభిక్షం, నాయకులు రచ్చ గోవర్ధన్,సత్తయ్య, సత్యనారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



బునాదికాలువను పరిశీలిస్తున్న ఎండి.జహంగీర్, తదితరులు



ప్రాథమిక పాఠశాలలో స్వపరిపాలన

నవతెలంగాణ-ఆలేరురూరల్

మండలంలోని శర్బనాపురం గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం స్వపరిపాలన దినోత్సవం నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులు ఒక్కరోజు ఉపాధ్యాయులుగా వ్యవహరించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం శ్రీదేవి, ఉపాధ్యాయుడు జూల రాములు, అంగన్వాడీ టీచర్ యాదలక్ష్మీ, స్వీపర్ రేణుక, మధ్యాహ్న భోజనకార్మికురాలు విజయ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



పైపులైన్ పనులకు మరమ్మతులు

నవతెలంగాణ-భువనగిరి రూరల్

భువనగిరి పట్టణంలోని 8వ వార్డులో పోచమ్మవాడ, జామ్కాన్ గూడ, సీతానగర్ ప్రాంతాలకు సప్లై అయ్యే కృష్ణా వాటర్ పైపులైన్ పగిలిపోవడంతో మున్సిపల్ చైర్మెన్ ఏనబోయిన ఆంజనేయులు, కమిషనర్ నాగిరెడ్డి సమస్యను తెలుసుకున్న వెంటనే స్పందించారు. స్థానిక కౌన్సిలర్ పంగరెక్కల స్వామి దగ్గర ఉండి పనులను పూర్తి చేయి ంచారు.ఈ సందర్భంగా కౌన్సిలర్ స్వామి మాట్లాడుతూ మహాశివరాత్రి పండుగ సందర్భంగా ప్రజలకు ఇబ్బంది కలగకుండా మున్సిపల్ వాటర్ సిబ్బందితో డ్యామేజ్ అయిన పైపులైన్ పనులను, పూర్తి చేయించి, వార్డు ప్రజలకు నీటిని సరఫరా చేయించారు.



కొనసాగుతున్న మండల దీక్ష

నవతెలంగాణ-రాజపేట

రాజపేట మండలం లోని రఘునాథపురం గ్రామాన్ని మండలంగా ఏర్పాటు చేయాలని ప్రభుత్వం అంటే గెజిట్‌ను విడుదల చేయాలను కోరుతూ చేస్తున్న రిలే నిరాహార దీక్ష శనివారం నాటికి 193వ రోజుకు చేరింది.ఈ దీక్షకు కలకుంట్లరమేష్, కుడుదులపద్మారావు, మాడూరి వెంకటేశం, రాజు, కటకంనగేష్, గుర్రంసిద్ధిరములు,బిర్రువెంకటేశం , ఆడెపుశ్రీశేలం మద్దతు తెలిపి సంఘీభావం ప్రకటించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ గాడి పల్లి శ్రవణ్, ఎంపీటీసీ బుడిగె రేణుక పెంటయ్యగౌడ్, ఉపసర్పంచ్ పల్లె ప్రవీణ్,మాజీ సర్పంచ్ రామింద్ల నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరికి దైవచింతన అవసరం

నవతెలంగాణ-ఆలేరురూరల్

ప్రతి ఒక్కరూ దైవచింతన కలిగిం ఉండాలని బీఆర్‌ఎస్ జిల్లా నాయకురాలు సోలిపురం అరుణ ఉపేందర్‌రెడ్డి అన్నారు.శనివారం మండలంలోని కొలనుపాక గ్రామంలోని మహాశివరాత్రి పండుగ సందర్భంగా ప్రసిద్ధ సోమేశ్వర ఆలయాన్ని కుటుంబసమేతంగా దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కసగలఅనసూయ, గడ్డంఅనిత,బొంకూరి భాగ్యలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

అదేవిధంగా మండలంలోని శర్బనాపురం గ్రామంలోని రామలింగేశ్వరస్వామి ఆలయంలో కొండల్‌రెడ్డి ఉమామహేశ్వరి దంపతులు ప్రత్యేకపూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కొమిరెడ్డి నర్సింహారెడ్డి దంపతులు, రాగి నర్సింహారెడ్డి,సీపీఐ(ఎం)మండల కార్యవర్గ సభ్యులు సుధగాని సత్తరాజయ్య, భక్తులు చంద్రకళ, సత్యలక్ష్మీ, వాణి, లక్ష్మీ, మణెమ్మ, తదితరులు పాల్గొన్నారు.



ఆలేరులో..

ఆలేరుటౌన్ : మండలకేంద్రంలో మహా శివరాత్రి పర్వదినం వేడుకలు పురస్కరించుకొని భక్తులు భక్తిశ్రద్ధల మధ్య ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు ఉదయం నుండే శివరాత్రి ఉపవాసాలు ఆహారం తీసుకోకుండా నిష్ఠతో నిర్వహించారు. సాయంత్రం శివాలయం శ్రీ రంగనాయక ఆలయం సంతోషిమాత శివాలయం లో అభిషేకం కుంకుమార్చన నిర్వహించారు.మున్సిపల్ చైర్మెన్ వస్పరి శంకరయ్య,టీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షుడు పుట్ట మల్లేశం, కౌన్సిలర్ బేతె రాములు, బీఆర్‌ఎస్ నాయకులు దయాల సంపత్, సిద్దేశ్వరాలయంలో ప్రత్యేకపూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పట్టణంలోని భక్తులు, పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని భక్తులు శివాలయాల్లో ప్రత్యేకపూజలు నిర్వహించారు.మార్కండేశ్వరస్వామి, నల్ల వీరభద్రస్వామి, బసవ లింగేశ్వరస్వామి,

బం గ్గ



భూదాన్‌పోచంపల్లిలో...



ఆలేరులో..

కాలబైరవునికి ప్రత్యేకపూజలు

నవతెలంగాణ-సూర్యాపేట

శనివారం మహా శివరాత్రి, త్రయోదశి కలిసొచ్చిన రోజు సందర్భంగా పట్టణానికి 15 కిలో మీటర్ల దూరంలో చివ్వెంల మండలంలోని ఉండ్రుగొండ లక్ష్మీనర్సింహాస్వామి గుడి సమీపంలో శ్రీ శ్రీ కోటి లింగేశ్వరగంగా మల్లికార్జున గుడి వెనుక గల రాయిపై వెలిసిన కాలబైరవస్వామిభక్తులు ప్రత్యేకపూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పూజారులు డాక్టర్ బడుగు సత్యనారాయణశాస్త్రి, బొడ్డు సొమ్మయ్య,మున్సిపల్ సిబ్బంది ఎస్‌ఎస్‌ఆర్ .ప్రసాద్, ఇండ్ల మనోజ్, నాగెల్లి చైతన్య, బత్తులరాజు, అజయ్ ఇతర భక్తులు పాల్గొన్నారు.

అన్నదానం

కోదాడరూరల్ :మండల పరిధిలోని కాపుగల్లు గ్రామంలో వీరభద్ర స్వామి దేవాలయంలో శివరాత్రి ఉత్సవంలో భాగంగా ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఎంపీపీ చింతా కవిత రాధారెడ్డి పాల్గొని శనివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కాసాని శ్రీనివాసరావు, నరసింహారావు, ఉపేందర్‌గౌడ్ పాల్గొన్నారు.



న్యూకేటగిరి విభాగంలో ఎడ్లపందాల ప్రారంభం

నవతెలంగాణ-పెద్దవూర

మండలంలోని చింతపల్లి గ్రామంలో తెలంగాణ తొలి దళితకవి దున్నాయి ఇద్దదాసు ఆరాధానోత్సవాలు పురస్కరించుకుని మహాశివరాత్రి సందర్భంగా శనివారం న్యూకేటగిరి విభాగంలో ఎడ్లపందాలను ఉమ్మడి జిల్లా ఎమ్మెల్సీ మంకెన కోటిరెడ్డి,రాష్ట్ర నాయకులు మన్నెం రంజిత్‌కుమార్‌యాదవ్,ఎంపీపీ చెన్ను అనురాధ సుందర్‌రెడ్డి ,అబ్బాస్ ఎడ్యుకేషనల్ సోసిటీ చైర్మెన్ ఎస్‌కె అబ్బాస్ పోటీలను అట్టహాసంగా ప్రారంభించారు.ఈ పోటీలకు ప్రకాశం గుంటూరు పల్నాడు, జిల్లాల నుంచి ఐదు జతలు పాల్గొన్నాయి ఎడ్లపందాలను తిలకించుటకు పెద్దవూర మండలంనుంచే కాకుండా ఆంధ్రా, సాగర్ నియోజకవర్గ నుంచి భారీసంఖ్యలో ప్రజలు తిలకిస్తున్నారు ప్రజలు కేరింతలు కొడుతూ చప్పట్లతో ఎడ్లపందాలకు స్వాగతం పలుకుతుండగా గిత్తలుగంతులు వేస్తూ ఆనందంగా సాగుతున్నాయి.ఈ కార్యక్రమంలో సర్పంచ్ సుంకిరెడ్డి సంజీవరెడ్డి,ఎంపీటీసీ జ్యోతిక్రిష్ణ, ఉపసర్పంచ్ కంసాని భారతి కొండలు, ఎంపీటీసీల ఫోరం మండలఅధ్యక్షులు పుట్లూరి రాజశేఖర్‌రెడ్డి,సర్పంచులు దండా మనోహర్‌రెడ్డి ,సర్పంచ్ నడ్డి లింగయ్య, బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు మిట్టపల్లి శ్రీనివాస్,మాజీ సర్పంచ్ పెద్దిరాజు జంగయ్య, బుర్రి రాంరెడ్డి పాల్గొన్నారు.

పరమేశ్వరుని ఆశీస్సులు అందరిపై ఉండాలి

నవతెలంగాణ-కోదాడరూరల్

ఆ పార్వతీ పరమేశ్వరుల ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ ఆకాంక్షించారు. శనివారం మహా శివరాత్రి పురస్కరించుకొని అనంతగిరి మండలం గొండ్రియాల గ్రామంలోని శ్రీ ఉమామహేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజాలు నిర్వహించి ఆయన మాట్లాడారు. మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా రాష్ట్ర, నియోజకవర్గ ప్రజలకు శివరాత్రి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలు భక్తిశ్రద్ధలతో శివరాత్రి పండుగను జరుపుకోవాలని ఎమ్మెల్యే కోరారు. అనంతరం ఎమ్మెల్యేను ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచి లీలావతి వెంకటేశ్వర్లు, ఆలయ చైర్మెన్ గంగూరు శ్రీనివాస్, బీఆర్‌ఎస్ నాయకులు మాగి యాకోబు, తుమ్మలపల్లి భాస్కర్, ప్రసాద్‌రెడ్డి, శ్రవణ్, ఒంటిపులి శ్రీనివాస్, ఖదీర్, నవీన్ రెడ్డి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.





సోనాలిక ట్రాక్టర్‌పై ఆసక్తి కనబరిచిన మంత్రి జగదీశ్‌రెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట

రాష్ట్ర వ్యాప్తంగా ఉత్తమ ట్రాక్టర్‌గా పేరుగాంచిన సోనాలిక తన నూతన ప్రోడక్ట్ అయిన సోనాలిక 90 హెచ్‌పీ హార్స్ పవర్ ఇంజన్‌పై రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి ఆసక్తి కనబరిచారు.ఈ సందర్భంగా షోరూం డీలర్ పాశం వేమారెడ్డి శనివారం స్థానిక క్యాంపు కార్యాలయంలో ట్రాక్టర్‌కు సంబంధించిన వివరాల గురించి మంత్రికి చెప్పారు.నూతన ఇంజన్ పనిచేసే విధానంపై డీలర్ మంత్రికి స్పష్టంగా అవగాహన కల్పించారు.నూతన ఇంజన్ సోనాలిక సీఆర్డీఐ90హెచ్‌పీ ట్రాక్టర్ పనిచేయు విధానం, మైలేజీ తదితర విషయాలను మంత్రికి క్షుణ్ణంగా వివరించారు.ఈ కార్యక్రమంలో పెన్‌పహాడ్ ఎంపీపీ నెమ్మాది భిక్షం, జెడ్పీటీసీ జీడిభిక్షం, మున్సిపల్ వైస్‌చైర్మెన్ పుట్ట కిషోర్, ఆత్మకూర్‌ఎస్ నాయకులు మర్ల చంద్రారెడ్డి పాల్గొన్నారు.



ప్రెస్‌క్లబ్ సభ్యులకు సన్మానం

నవతెలంగాణ-పెన్‌పహాడ్

మండల పరిధిలోని నాగులపహాడ్ శ్రీశ్రీశ్రీ త్రికుటేశ్వర ఆలయంలో మహాశివరాత్రి పర్వదినం పురస్కరించుకొని ఆలయానికి వచ్చిన మండల ప్రెస్ క్లబ్ కమిటీ సభ్యులను ఆలయ కమిటీ చైర్మెన్ సంకరమద్ది నిరంజన్‌రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించినారు. ప్రెస్‌క్లబ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఒగ్గు సోమన్న, చెరుకుపల్లి నాగేశ్వరరావుతో పాటు కమిటీ సభ్యులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ గౌరవ అధ్యక్షులు కొండ జానకిరాములు, ఉపాధ్యక్షుడు ఒగ్గు సతీష్, మచ్చ బక్కయ్య, ప్రెస్ క్లబ్ గౌరవాధ్యక్షులు ధనియాకుల వెంకటేశ్వర్లు, గౌరవ సలహాదారులు చలిగంటి పుల్లయ్య, చట్టు వెంకటేశ్వర్లు, పాలకూరి రవి కుమార్, కొలిపాక వంశీకృష్ణ, మీసాల నాగయ్య, బొలికొండ వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.